# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 9, జూలై 2023 | 16 పేజీలు


## అనేక సంక్షేమ పథకాలను
## ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్‌దే



- ప్రస్తుత తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ రావాలి
- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం
- రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16 లో..

# గోదారి నీళ్లు
# ఇప్పట్లో లేనట్టే

- నిధులు లేక పేదరికంలో సీతారామ లిఫ్ట్
- సిఎంకు చెప్పినా దిక్కులేదు
- రూ.93 కోట్ల భూసేకరణ బకాయిలు
- ఇరిగేషన్ అధికారులను తరిమికొడుతున్న బాధితులు

సత్తుపల్లి-ప్రభాతవార్త: సత్తుపల్లికి గోదావరి నీళ్ళన్నారు..,దానికి సీతారామ ఎత్తిపోతల పథకమని పేరెట్టి ఇంకేముంది ఈ ప్రాంతమంతా స్వర్గతుల్యమౌతుందని ఊరూవాడా డంకాబజాయించిమరీ గొప్పలు చెప్పుకున్నారు., ముఖ్యమంత్రి కెసిఆర్ కలల స్వప్నమన్నారు., కోటానుకోట్ల బడ్జెట్‌తో అసలు తెలంగాణా రాష్ట్రానికే ఇది తలమానికమౌతుందని నమ్మబలికారు.., నానా హడావిడి చేశారు. జనం కూడా నిజమనుకున్నారు. దుమ్ముగూడెం వద్ద గోదావరి నీటిని మోటార్లద్వారా పైకెత్తి అక్కడినుంచి 12 ప్యాకేజీల ద్వారా ఆ జలసిరులను సత్తుపల్లి నియోజకవర్గానికి తెచ్చేస్తాం ఇంకేముంది రైతాంగమంతా పంటలు పండించుకోడానికి అరకలు కట్టుకుని సిద్ధంగా ఉండమని ప్రచారం చేశారు. కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. కాలువల తవ్వకాలు., భూసేకరణ ప్రక్రియ.,ఈ ప్రాధమిక పనులను మొదలెట్టి ఏళ్ళు గడుస్తున్నాయి. ప్రగతి ఎక్కడిదాకా వచ్చిందోనని పరిశీలిస్తే.,

2వ పేజీలో...



## భద్రాచలం నియోజకవర్గంలో పూర్వవైభవంగా
# దిశగా టీడీపీ

- అన్ని పార్టీల కన్నా ముందుగానే అభ్యర్థిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు
- క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేస్తున్న శశీంధర్
- టీడీపీ అభిమానులను, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నాలు తీవ్రతరం
- రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామంటున్న కార్యకర్తలు
- టీడీపీ అభిమానుల్లో నూతన ఉత్సాహం



2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సమైఖ్యాంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి అపూర్వ ఆదరణ ఉండేది. రాష్ట్ర విభజన అనంతరం అనేక నియోజకవర్గాల్లో ఆదరణ కోల్పోతూ వచ్చింది. కానీ భద్రాచలం, అశ్వారావుపేట, సత్తుపల్లి వంటి నియోజకవర్గాలలో నేటికి బలమైన క్యాడర్‌ను కలిగి ఉంది. భద్రాచలం నియోజకవర్గంలో రాష్ట్ర విభజన అనంతరం కూడా 2014లో ఒక శాతం ఓట్ల సమీప వ్యత్యాసంతో సీపీయం చేతిలో ఓటమి చవిచూసింది. 2014 ఎన్నికల అనంతరం టిడిపిలో ఉన్న ముఖ్య నాయకులు అధికార పార్టీ అయిన అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నష్టపోతూ



# నగరంలో
# వాడ వాడ పువ్వాడ

- రూ.12కోట్లతో వీడియో టెక్నాలజీతో సీసీ రోడ్లు మంజూరు
- రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం
- 29,30వ డివిజన్లలో కలియ తిరిగిన పువ్వాడ

ఖమ్మం ప్రభాతవార్త : వాడ వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నగరంలో 29,30వ డివిజన్లలో విస్తృతంగ పర్యటించారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ పార్కుకువెళ్ళి అక్కడ సౌకర్యాలను పరిశీలించారు. పార్క్‌లో ఉన్న చెస్ బోర్డు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి వాకర్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా డివిజన్‌లోని ఇంటింటికి నేరుగా వెళ్ళి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీటిని పరిశీలించారు. నీరు పుష్కలంగా వస్తున్నాయి అని ఆయా గృహంల్లోని మహిళల చెప్పడంతో మంత్రి పువ్వాడ సంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్‌లో విద్యుత్ తాగునీరు. పారిశుధ్యం వృద్ధుల ఫించన్, డ్రెయిన్లు తదితర సమస్యలపై

2వ పేజీలో...

# వైఎస్ఆర్ మహనీయుడు

- పాలేరు నియోజకవర్గానికి వైఎస్ఆర్ పాలన అందిస్తా
- ప్రజా ప్రస్థానం పాదయాత్ర కొనసాగుతుంది
- వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



2 లో..

పాలేరు, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పాలేరు నియోజకవర్గానికి వైఎస్ఆర్ పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పాలేరు మట్టి సాక్షిగా మాటిచ్చానని, నమ్మకంగా ప్రజా సేవ చేస్తానని తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా కరుణగిరి సమీపంలో వైఎస్ఆర్‌టీపీ పాలేరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో







# గోదారి నీళ్లు ఇప్పట్లో లేనట్టే

**మొదట పేజి తరువాయి...**

ఇది ఇప్పట్లో జరిగేలా కనిపించడంలేదు. కొందరు ఇరిగేషన్ ఇంజనీర్లే దీని పేరుచెబితే నొసలు చిట్లిస్తున్నారు. "ఆ..ఇది ఇప్పట్లో అయ్యేది కాదు పెట్టేది కాదండీ" అంటూ నిట్టూరుస్తున్నారు. సాక్షాత్తూ ప్రభుత్వమే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మొదలెట్టిన ఇంతటి ప్రాజెక్టు ఇలా ఎందుకైపోయిందా అని లోతుల్లోకి వెళ్ళి ఆరాతీస్తే.,పాలనా పరమైన డొల్లతనమే ప్రధానంగా కనపడుతున్నది. "ఇంటి పేరు కస్తూరి వారు.,ఇంట్లో గబ్బిలాల కంపు" అన్న సామెతలా సర్కార్ నుంచి ఈ ఎత్తిపోతలకు అవసరమైన డబ్బులు అందడంలేదు. గొప్పలు చెప్పుకోవడమే గానీ.,వాటిని సార్థకం చేసుకోవడంలో పాలకులు శ్రద్ధ చూపడంలేదు. సగం సగం కాలువలు తవ్వేసి అలా పెట్టి ఉంచితే.,ఇంకేముంది సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రభుత్వం మొదలెట్టిందిలే.,మెల్లగా ఏదో దశాబ్దంలో పూర్తి చేయకపోతారా అంటూ ప్రజలు అమాయకంగా ఆలోచిస్తారని గానీ బహుశా భ్రమలో ఉన్నారేమో గానీ., వారెప్పుడూ అమాయకులు కారు. అన్నీ గమనిస్తున్నారు. ఈమధ్యలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోక్యం చేసుకుని.,మొన్న జూన్ నాటికి ఏకంగా గోదావరి నీళ్లే పారించేయాలని ఆకాంక్షించారు. జూలై కూడా ఐపోవస్తున్నది. దీంతో పాటే ఎన్నికలు కూడా ముంచుకొస్తున్నాయి. మళ్ళీ ఇదే ప్రభుత్వం వస్తే ఫర్వాలేదు. కాలధర్మంలో ఏదైనా తారుమారు జరిగితే ఇది మరో ఇందిరాసాగర్ కాదుకదా అనే భయాలు కూడా ప్రజలను పట్టిపీడిస్తున్నాయి.

**ఇప్పుడు ఏ పరిస్థితుల్లో ఉన్నది ?**

సత్తుపల్లి ట్రంక్ కింద ఉన్నటువంటి 9,10,11,12 ప్యాకేజీల్లో వేగంగా కాలువల పనులు జరగాలంటే అత్యవసరంగా రూ.93కోట్ల భూసేకరణ బకాయిలు రైతులకు చెల్లించాలి. దాదాపు రెండేళ్ళకు పైగా ఈ సమస్యకు అతీగతీ లేదు. దీనిపై ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ఈమధ్యన స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కే నివేదించినట్లు తెలుస్తున్నది. అంటే సమస్య ఆయన దృష్టిలో కూడా ఉన్నట్లే కదా. అయినా నిధులు విదల్చడంలేదంటే దీనిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంలేదనే భావనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో బాధిత రైతాంగం తమ భూముల్లో కాలువలను తవ్వనివ్వడంలేదు. కొన్ని చోట్ల అధికారులను థరిమి కొట్టారు కూడా. గరిష్ఠంగా 400 ఎకరాలకు పరిహారం పెండింగ్ ఉన్నది. ఈ పర్యవసానంతో ఇంజనీర్లు చేతులెత్తేశారు. మేవేం చేయగలమండి డబ్బులు లేనప్పుడు అంటున్నారు. కాంట్రాక్టర్లు కూడా ఇదే దోవలో ఉన్నారు. చేసిన పనులకే ఇంకా చాలా భాగం బిల్లులు రావాలంటున్నారు. ఇవి వచ్చేదెప్పుడు ? పనులు మొదలయ్యేదెప్పుడు ? ఒకవేళ ప్రభుత్వం వీటిని విడుదల చేసి పరుగులు పెట్టించినా, ప్రధాన కాలువ సంగతి సరేగానీ.,బ్రాంచి కెనాల్స్, సబ్‌కెనాల్స్ కూడా తవ్వాలి. అసలు వాటికింకా టెండర్ ప్రక్రియే జరగలేదని కొందరు అధికారులే అంటున్నారు. ఇవన్నీ సంపూర్ణంగా పూర్తవ్వాలంటే గరిష్ఠంగా మూడేళ్ళు పడుతుందట. ఇప్పుడు అర్థమైందా.,ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ప్రగతి ఎక్కడ ఆగిందో.

# నగరంలో వాడ వాడ పువ్వాడ





**మొదట పేజి తరువాయి...**

ఆరా తీశారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని అవసరం అయ్యే చోట సీసీ రోడ్స్, సైడు కాల్వలకు ప్రతిపాధనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా అని అవ్వలను ఆరా తీశారు. ప్రతి నెల ఆసరా పెన్షన్ అందుతున్నాయని అవ్వలు బదులిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా సుడా నిధులతో 30వ డివిజన్‌లో రూ. 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ...ఖమ్మం నగరం నేడు అద్భుతంగా ప్రజలకు అవసరమయ్యే అన్ని వసతులు కల్పించామని ప్రతి గల్లిలో వీడియో టెక్నాలజీతో సీసీ రోడ్స్ వేశామని ఇప్పటికే ఎస్‌డీఎఫ్ నిధులు రూ.50కోట్లతో అన్ని డివజన్లలో దాదాపు మూడు కిలోమీటర్ల మేర సైడ్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ పుణ్యమా అని ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వగలిగామని అన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకుఉ గోళ్ళపాడు ఛానల్‌పై మరో పార్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు యర్లగోపి, శ్రీకాంత్, సరస్వతి, కమల, లక్ష్మి వెంకన్న, కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్‌కమిషనర్ మల్లీశ్వరి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ మహనీయుడు
## పాలేరు నియోజకవర్గానికి వైఎస్ఆర్ పాలన అందిస్తా

**మొదట పేజి తరువాయి...**

వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాలనను ప్రతి గడపకూ చేరుస్తామని అన్నారు. త్వరలో పాలేరు నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. నాలుగు వేల కిలోమీటర్ల ప్రస్థానం పాలేరు గడ్డమీదనే పూర్తి చేస్తామని తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని, ప్రతి వర్గాన్నీ గుండెల్లో పెట్టుకున్న మహనీయుడు వైఎస్ఆర్ అని అన్నారు. మంచి నాయకుడు కాబట్టే మహానాయకుడు అయ్యాడన్నారు. ముఖ్యమంత్రి అంటే రాజశేఖర్‌రెడ్డి అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## భద్రాచలం నియోజకవర్గంలో
# పూర్వవైభవంగా దిశగా టీడీపీ

**మొదట పేజి తరువాయి...**

వచ్చింది. 2019వ ఎన్నికలలో టీడీపీ పార్టీ నుండి ఎన్నికైన అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యేలు సైతం టీఆర్ఎస్‌లో చేరడంతో ప్రస్తుతం టీడీపీ పార్టీ అసెంబ్లీలో ఉనికిని కోల్పోయింది. తదానంతరం పరిణామాల క్రమంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలంగాణ రాష్ట్రం నుండి ఒక బలమైన బీసీ సామాజిక నాయకుడు జ్ఞానేశ్వర్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్లమెంట్‌ల వారీగాను, అసెంబ్లీల వారీగాను ఇంచార్జ్‌లను నియమించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారు. ఈ తరుణంలో భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్‌గా యువకులు పార్టీ ఆశయాల పట్ల అపారమైన గౌరవం, అనుభవం ఉన్న విద్యావంతుడైన ఈసం శశీంధర్‌ను నియమించడం జరిగింది.

**అన్ని పార్టీల కన్నా ముందుగానే అభ్యర్థిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు**

తెలంగాణ రాష్ట్రంలో ముందస్తుగా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయని ప్రతిపక్షం గత సంవత్సరం కాలంగా ఎన్నికల వేడిని రాజేసింది. అప్పటి నుండి తెలంగాణ తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమిస్తూ కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేసుకుంటూ వస్తుంది. ఇందులో భాగంగా భద్రాచలం నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమించిన ఈసం శశీంధర్‌నే అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. శశీంధర్ గత 6 నెలల నుండి నియోజకవర్గంలో వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెంతో పాటు భద్రాచలం పట్టణంలో తిరుగుతూ టిడిపి అభిమానులను, కార్యకర్తలను కలుస్తూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అసెంబ్లీ బరిలో నిలవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేస్తున్నాడు. అదేవిధంగా టీడీపీలో ఉన్నటువంటి సీనియర్ నాయకులను కలిసి వారి ఆశ్శీసులతో పాటు అనుభవాలను, సలహాలను, సూచనలను తీసుకుంటూ ప్రజాక్షేత్రంలో చొచ్చుకుపోతున్నాడని టీడీపీ నాయకులు తెలియజేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీల ముందుగానే భద్రాచలం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిని ప్రకటించడం పట్ల అభిమానుల్లో ఆనందోత్సాహాలు పెల్లుబుక్కాయి.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న టీడీపీ అభ్యర్థి శశీంధర్

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఈసం శశీంధర్ ఇప్పటికి వాజేడు మండలం మొదలుకొని భద్రాచలం వరకు నియోజకవర్గం మొత్తం క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రతిరోజు ప్రజల మధ్యనే ఉంటూ ప్రభుత్వ ఫైఫల్యాలను వివరిస్తూ కార్యకర్తల్లో పార్టీ సిద్ధంతాలను తెలియజేస్తూ నూతన ఉత్తేజాన్ని నింపుతున్నాడు. ఒక ప్రక్క సీనియర్ నాయకులను, కార్యకర్తలను కలుస్తూ మరోపక్క పార్టీ పట్ల అభిమానం ఉన్న యువతను పార్టీలో సభ్యత్వం కల్పిస్తూ ముందుకు పోతున్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి పూర్వవైభవం తీసుకువచ్చి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు ఈ జిల్లా నుండి గెలిచి బహుమతిగా అందించాలని కార్యకర్తలను ఉత్తేజం నింపుతున్నాడు. అదేవిధంగా భద్రాచలం పట్టణానికి అవసరమైన మౌళిక వసతులతో పాటు కరకట్ట, డంప్‌యార్డ్, నియోజకవర్గంలోని పోడుభూముల, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందజేయడంలోను న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

**టీడీపీ అభిమానుల్లో నూతన ఉత్సాహం...** టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈసం శశీంధర్‌ను అభ్యర్థిగా ప్రకటించడంపై టీడీపీ అభిమానుల్లో నూతన ఉత్సాహంతో పార్టీ పూర్వవైభవానికి పునాదులు వేస్తున్నారు. యువకుడు విద్యావంతుడు, ఎటువంటి నేరచరిత్ర లేని, ఆదివాసీ తెగకు చెందిన ఈసం శశీంధర్ ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే మనస్తత్వం కలిగి ఉండడం, సమస్యలను సూటిగా ప్రజలతో మమేకమై ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాక్కుఛాతుర్యం కలిగి ఉండడం వంటి లక్షణాలు కలిగిన శశీంధర్‌ను అభ్యర్థిగా ప్రకటించడంపై రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌కు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఉమ్మడి సమైఖ్యాంధ్ర ప్రదేశ్‌లో జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో 50వేలు పైబడి ఓట్లను సాధించి ద్వితీయ స్థానంలో నిలుస్తూ బలమైన క్యాడర్‌ను కలిగి ఉన్న టీడీపీ పార్టీ రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధించి తీరుతామని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా భద్రాచలం పట్టణంలోని సీనియర్ నాయకులు అయిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు ఎస్కే అజీం, కంభంపాటి సురేష్, కార్యదర్శి కుంచాల రాజారాం మొదలగు వారి ఆశీస్సులు తనకున్నాయని, రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా భద్రాచలం నియోజకవర్గంలోని టీడీపీని గెలిపించి తీరుతామని నియోజకవర్గ అభ్యర్థి ఈసం శశీంధర్ పేర్కొన్నారు.



## ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



*అశ్వారావుపేట రూరల్, జూలై 8 ప్రభాతవార్త:*
మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన మక్కల నాగరాజు ఇటీవల ప్రమాదశాత్తు మరణించారు. కాగా ఆయనకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్న నేపథ్యంలో పార్టీ తరపున మంజూరైన రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా మృతిడి తల్లి అంకమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిర్రం వెంకటేశ్వరావు, ఉప్పల మురళి, శ్రీను, శ్రీరామమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకుంటలో వైఎస్ఆర్ 74వ జయంతి

*అశ్వారావుపేట అర్బన్, జూలై 8 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో మాజీ సిఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా దిమ్మ పార్టీ జెండాను ఎగుర వేసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరి దుర్గారావు, రామలక్ష్మయ్య, బొడ్డు సత్యనారాయణ, సోమరాజు, నాగులు, లక్ష్మణరావు, శ్రీరాములు, ముత్తయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ 74 వ జయంతి



*అన్నపురెడ్డిపల్లి, జూలై 08, ప్రభాతవార్త*
మాజీ ముఖ్యమంత్రి డా॥ రాజశేఖరరెడ్డి 74 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు. కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు మరువ లేనివని, అత్యవసర పరిస్థితులలో ఉచిత సేవలందించేందుకు108, 104 తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు, ఆరోగ్యశ్రీ, రెండు రూపాయల కిలో బియ్యం వంటి పలు సంక్షేమ పథకాలతో తెలుగురాష్ట్రాల ప్రజల హృదయాలలో చెరుగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌బోడా పద్మ, స్థానిక నాయకులు ప్రసాద్, కోటేశ్వరరావు, జమలయ్య, అహ్మద్, పుల్లయ్య, నర్సింహారావు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలనువిస్తృత పరుస్తాం

*త్రిపురారం,8జులై,ప్రభాతవార్త:*
సమాజంలోని పేద నిరుపేద, అభాగ్యులకు అండగా ఉండేందుకు తమ ఫౌండేషన్ చేస్తున్న సేవలను విస్తృత పరచనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. తమ సేవా కార్యక్రమంలో భాగంగా దుగ్గేపల్లి ,కొనతాలపల్లి ,లక్ష్మీపురం, కామారెడ్డిగూడెం, కోమటిగూడెం తదితర గ్రామాలలోని పేదరికంలో ఉన్న ,వివిద కారణాలతో బాధపడుతున్న 35మంది బాధితులకు 1,75వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచులు జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి ,రమేష్‌రెడ్డి,చిమట మట్టయ్య యాదవ్, దాసరి అడవయ్య,తదితరులతో కలిసి స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు.సామాజిక సేవలో భాగంగా,మానవసేవే మాధవ సేవలక్ష్యంగా తమఫౌండేషన్ పనిచేస్తుందని, నిస్వార్థంగా పనిచేస్తున్న తమ ఫౌండేషన్ సేవలను సద్విని యోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భరత్‌రెడ్డి, అనంతరెడ్డి,తిరుమలగిరి (సాగర్) దిలీప్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, ప్రభావతి, సంజీవరెడ్డి, ఫౌండేషన్, లింగయ్య, కార్యనిర్వాహకులు చిరంజీవి, పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



*తల్లాడ, జులై 08, ప్రభాతవార్త*
గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రమైన తల్లాడలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీబావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సివై. పుల్లయ్య. ఏ. అశోక్, ఎస్‌కె. లాల్‌మియా, ఐఎఫ్‌టియూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ కార్మికులు వేలాద్రి, శ్రీహరి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, లాజర్, కృష్ణ, సత్యం, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ఇచ్చిన హామీలను ప్రధాని మోడి వెంటనే నెరవేర్చాలి



*తల్లాడ, జులై 08, ప్రభాతవార్త*
భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ప్రధాని మోడీ గో బ్యాక్ కార్యక్రమం శనివారం తల్లాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటి సభ్యులు సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడి యువతకు, తెలంగాణకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని దుయ్యబట్టారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటా ప్రేమ్‌కుమార్, యం. ప్రసాద్, ఐ. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్ కుటుంబాన్ని పరామర్శించిన పోటు



*తల్లాడ, జులై 08, ప్రభాతవార్త*
ఇటీవల మృతిచెందిన మహమ్మద్ జాఫర్ కుటుంబ సభ్యులను ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ కార్యదర్శి యం. అశోక్, ఎస్‌కె. లాల్‌మియా, డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.
కొండూరు పరామర్శ...జాఫర్ కుటుంబాన్ని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బలపరిచిన అభ్యర్థి కొండూరు సుధాకర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తూము వెంకట నారాయణ, దుండేటి కేశవరెడ్డి, మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, షేక్ యాకుబ్ పాషా, మాగంటి శ్రీను, పోట్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## 57బస్తాల నల్లబెల్లం, 10కేజీల పటిక పట్టివేత



*నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త:*
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఖమ్మం జిల్లాలోకి అశోక లీలాండ్ వాహనంలో అక్రమంగా రవాణా అవుతున్న 57 బస్తాల (2280 కేజీల) నల్లబెల్లం, 10కేజీల పటిక, 5లీటర్ల నాటుసారాయిని శనివారం తెల్లవారు జామున ముదిగొండ మండలంలోని వల్లభి గ్రామం వద్ద నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులలోని వల్లభి వద్ద వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా అశోక లీలాండ్ వాహనంలో తరలిస్తున్న నల్లబెల్లం, పటిక, సారాయిని గుర్తించి పట్టుకున్నారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న బాణోత్ వేలాద్రి, రామిశెట్టి ప్ర కాష , బర్మా నాగరాజులను వారు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన అశోక లీలాండ్ వాహనంతో పాటు వాటిని వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ ఆర్.విజేందర్, ఎస్సై బి.శంకర్, హెడ్‌కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ జే.రామారావు, ఎం.లాలు, బి.హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

*టేకులపల్లి, ప్రభాతవార్త:*
ఉద్యోగం రాదనే మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని తడికలపూడి రోడ్‌లో నివాసం ఉంటున్న బానోత్ శివలాల్ (28) అనే యువకుడు డిగ్రీ పూర్తి చేశాడు. పోలీస్ కానిస్టేబుల్ సహ పలు ఉద్యోగాలకు ప్రయత్నం చేశాడు. కానీ ఏ ఉద్యోగం రాలేదు. దాంతో తీవ్ర మనస్థాపం చెందాడు. ఈ క్రమంలో ఇంటిలో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాపునత చేపట్టారు.



## వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు





*వైరా,జులై08,ప్రభాతవార్త:*
కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం ఆధ్వర్యంలో వైరాలో స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయం నుండి ఐఎంఎల్ డిపో వరకు మోటార్‌సైకిల్ ర్యాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి బానోతు విజయబాయి, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్‌తో కలిసి పాల్గొన్నారు. బైక్ ర్యాలీతో బయల్దేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారకానగర్ వద్ద ఉన్న వెస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పోలీసులు బైక్ ర్యాలీలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బందబోస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, ఫణితి సైదులు, రహీం, దార్న రాజశేఖర్, రేచర్ల వెంకటేష్, పలువురు కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

**-సీతమ్మసాగర్ ప్రాజెక్టు అనుమతులు పొంది పనులు ప్రారంభించాలి**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

2013 భూ సేకరణ చట్టం ప్రకారం సీతమ్మసాగర్ నిర్వాసిత రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్ని అనుమతులను తీసుకుని వెంటనే పనులను ప్రారంభించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో సీపీయం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సోషల్ మీడియా సభ్యుల సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా బండారు రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ .. సీతమ్మసాగర్ నిర్వాసిత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.8లక్షల మాత్రమే చెల్లించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని మొదట విడత సర్వేలో తీసుకున్న భూమిలో కరకట్ట పనులు పూర్తి కాలేదని, దీని వల్ల సమీపంలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుచేత అన్ని అనుమతులను పొంది కరకట్ట నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కోసం తీసుకున్న భూములు కాకుండా మిగతా సాగు భూములకు నీరందే మార్గాన్ని ప్రభుత్వం చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బ్రహ్మాచారి, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు బొల్లి సత్యనారాయణ, మారాయిగూడెం సర్పంచ్ టీ.తిరుపతిరావు, ఎస్కె హుస్సేన్అహ్మద్, గుడ్ల సాయిరెడ్డి, యలమంచి చిన్ను, ప్రభాకర్, మహేంద్రనాథ్, రామచిట్టి, పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య శిబిరం

*భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:*

భద్రాచలంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు రోడ్డులోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కంటి పరీక్షలు నిర్వహించి కేటరాక్ట్ ఉన్నటువంటి వారిని ఆసుపత్రి వారు వారి స్వంత వాహనంలో తీసుకువెళ్ళి ఆపరేషన్లు చేసి తీసుకువస్తారని ఆల్ పెన్షనర్స్ అషోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్వీ ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉచితంగా మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తారని, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, కోల్ మైన్ పెన్షనర్స్, హెల్త్ కార్డులు కలిగిన వారందరూ అర్హులని, కావున కంటి శిబిరంకు వచ్చునప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డులు తీసుకురావాలని తెలిపారు. కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, బదరీ నాథ్, కిషన్‌రావు, కన్నయ్య లాల్, రాంబాబు, రామకృష్ణం రాజు, దుర్గాప్రసాద్, టీ.శివప్రసాద్, సుబ్బయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా శాశ్వత సభ్యత్వ నమోదు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధమైన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాచర్ల రామచంద్రయ్య శాశ్వత సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాచలంలో ప్రముఖ వైద్యనిపుణులు అయిన జయభారతి ఆసుపత్రి యజమాని డా.సుదర్శన్‌రావుకు మొదటి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య మాట్లాడుతూ .. మార్కండేయ పద్మశాలి సంఘ సభ్యులందరూ తప్పనిసరిగా సంఘం సభ్యత్వం తీసుకోవాలని సమాజంలో పద్మశాలీల ఐక్యతను చాటిచెప్పాలని అన్నారు. అదేవిధంగా పద్మశాలి యువత అన్ని రంగాల్లో రాణించాలని, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలను పాలకపక్షాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, మన ఐక్యతను అన్ని రాజకీయ పక్షాలకు తెలిసే విధంగా సభ్యత్వాల ద్వారా తెలియజేయాలన్నారు. నమోదు కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరి మంచుకట్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరి యలగందుల రాజేశ్వరరావు, భద్రాచలం మండల అధ్యక్షులు అనుముల గంగాధర్‌రావు, కోశాధికారి జీ.శ్రీనివాసరావు, తుమ్మ చంద్రశేఖర్, చలమాల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని శనివారం ఫారెస్టు చెక్‌పోస్టు నందు బ్రిడ్జి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనపడ్డారు. వారిని ఆపి పరిశీలించగా కంగారు పడ్డారు. వివరాలు ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం చెప్పడంతో తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభ్యమైంది. వీరిని వెంటనే అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ .. మల్కనగిరి జిల్లాకు చెందిన రాజా బిసారి, రాజేష్ విశ్వాస్ అనే ఇద్దరు వ్యక్తులు ఓఆర్ 10ఎఫ్ 4792 అనే నెంబర్ గల మోటార్ సైకిల్‌పై ఒడిస్సా ప్రాంతం సరిహద్దుల నుండి కొనుగోలు చేసి హైద్రాబాద్‌లో అమ్మేందుకు తీసుకువెళ్తున్నట్లు పట్టుబడ్డ నిందితులు తెలిపారు. పట్టుబడిన గంజాయి బరువు 20 కిలోలు ఉందని, దీని విలువ సుమారు రూ.4లక్షలు ఉంటుందని, వీరిపై సీఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం వివరించిన ఐటిడిఏ పీవో

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, గృహాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదువుతున్న గిరిజన విద్యార్థుల పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షా ఫలితాలు శుక్రవారం రాత్రి పాఠశాలల వారీగా సేకరించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. 31 ఆశ్రమ పాఠశాలలు, 15 వసతి గృహాలు, ఒకటి బెస్ట్ అవైలబుల్ స్కూల్ 532 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 526 మంది పరీక్షలు రాశారని అన్నారు. 31 ఆశ్రమ పాఠశాలలో 424 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 418 మంది పరీకలు రాశారని, దీంట్లో 325 మంది పాసయ్యారని 93 మంది ఫెయిలయ్యారని, ఆరుగురు గైర్హాజరయ్యారని అన్నారు. 15 వసతి గృహాలలో 106 మంది పరీకలు రాయగా 86 మంది పాసయ్యారని, 20 మంది ఫెయిల్ అయ్యారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ఇద్దరు పరీకలు రాయగా ఇద్దరు ఫెయిల్ అయ్యారని అన్నారు. దీంట్లో బాలురు 323 మంది పరీక్షలు రాయగా 266 మంది పాసయ్యారని, 57 మంది బాలురు ఫెయిలయ్యారని, బాలికలు 201 మంది పరీక్షలు రాయగా 152 మంది పాసయ్యారని 49 బాలికలు ఫెయిలయ్యారని అన్నారు. సప్లమెంటరీ పరీక్షలు చాలా కష్టపడి రాసిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలుపుతూ 78.14 శాతం రిజల్ట్ రావడంతో సంబంధిత హెచ్‌ఎంలకు, వార్డెన్‌లకు, సబ్జెక్ట్ టీచర్లకు ఆయన అభినందనలు తెలిపారు.

## రామయ్య సేవలో టీఎన్‌జీవోఎస్ రాష్ట్ర సోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్

*భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:*



టిఎన్జీవోస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యకులు వ ఖ త ా ్య ల సత్యనారాయణ గౌడ్ కుటుంబ సమేతంగా శనివారం భద్రాద్రి రామున్ని దర్శించుకోవడం జరిగింది. ఆలయ ఉద్యోగస్తులు స్వాగతం పలికి దర్శన తదనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషట్ అధ్యకులు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. భద్రాద్రి రాముడు దర్శనం పరమ పావనమని, ఎన్నో జన్మల సుకృతం అని కొనియాడారు. తదనంతరం ఆలయ ఉద్యోగస్తులకు, టీఎన్జీఓస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఉద్యోగస్తుల సమస్యల సాధనకు అహర్నిశలు పనిచేసే ఏకైక సంఘం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అని త్వరలోనే ఉద్యోగస్తులు అందరికీ ఐఆర్ ప్రకటించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యకులు అమరనేని రామారావు, అసోసియేట్ అధ్యకులు రామనరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు, భద్రాచలం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగురి బాలకృష్ణ, ట్రెజరీ పడిగ నరసింహారావు, అంజిబాబు, భాస్కర్, అన్వర్, టెంపుల్ ఉద్యోగస్తులు శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, సాయిబాబు పాలొన్నారు.

# బదిలీలు, పదోన్నతులు, నియామకాలకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*




ఉపాధ్యాయుల బదిలీలపై ఉన్నత న్యాయస్థానంలో ఉన్న కేసు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, సాధ్యం కాని యెడల పదోన్నతులు, నియామకాల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం శనివారం భద్రాచలంలో సంఘం ప్రాంతీయ కార్యాలయంలో బి.కిషోర్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా చావ రవి మాట్లాడుతూ.. పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉండటం వలన పిల్లలకు నాణ్యమైన విద్య అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతులు, నియామకాల ద్వారానే ఖాళీలు భర్తీ అవుతాయన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో 21 జిల్లాలకు డీఈఓ పోస్టులు, నియోజకవర్గానికి ఒక డిప్యూటీ ఈఓ పోస్టు, ప్రతి నూతన మండలానికి ఒక ఎంఈఓ పోస్ట్ మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కోసం సర్వీసు పర్సన్స్‌ను, ఉపాధ్యాయ ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారానికి దశలవారీ ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ.. గత పిఆర్సి సిఫారసు మేరకు ఏజెన్సీ హెచ్చార్యే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి సమస్యలపై ఈనెల 20న చలో ఎస్పీడీ ఆఫీస్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై జూలై 17న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ, ఉపాధ్యక్షులు బి.మురళీమోహాన్, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు డి.తావుర్య, ఎస్.విజయకుమార్, ఎం.పద్మారాణి, బి.రాము, పి.జయరాజు, కె.గంగాధర్, డి.దాసు, కె.సీతారామయ్య, బి.బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత సుధాకర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి



**సత్తుపల్లి, జూలై 8, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరికి వారే పోటా పోటీగా జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్



దంపతులు సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో కార్ల ర్యాలీతో ఈ జయంతి వేడుకలు నిర్వహించగా, మరో నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సత్తుపల్లి వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల కేంద్రాలలో కార్యకర్తలు, నాయకుల మధ్య మోటార్ సైకిళ్లర్యాలీతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా నియోజకవర్గమైన కేంద్రమైన సత్తుపల్లిలో మాజీ ముఖ్యమంత్రి సర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అ భిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేస్, కౌన్సిలర్‌లు మందపాటి పద్మ జ్యోతి, రవీంధర్‌రెడ్డి, ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేంసూరు మండలంలోని మర్లపాడులో మరియు పెనుబల్లి కల్లూరు, తల్లాడ గ్రామాలలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రాలైన పై గ్రామాల్లో నాయకులు కార్యకర్తల మధ్య మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించి తాను జిల్లా స్థాయి ఉద్యోగాన్ని సైతం వదులుకొని సేవ చేయాలనే ఉద్దేశంతో మీ ముందుకు వచ్చానని, తనను ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్, ఖమ్మం సభలో మాన్ పెస్టోను అమలు చేసి తీరుతామని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఫెలోషిప్‌కు ఎంపికైన నవభారత్ పూర్వ విద్యార్థి

**సత్తుపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**



ప్రపంచ దేశాలలో డవలప్మెంట్ కంట్రీలలో హిందూ మహా సముద్రంలో శబ్ద తరంగాలు గుర్తించడానికి అధునాతన హైడ్రో కౌస్టిక్ టెక్నాలజీ పరిశోధనా పరిజ్ఞానం పొందడానికి సీఎస్ఐఆర్ఓ హోబర్ట్ తస్మానియా , ఆస్ట్రేలియాలో జరిగే ప్రోగ్రెస్ ఫెలోషిప్ అయినటువంటి పోగోస్కోర్‌కు ఇండియా తరుపున నవభారత్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి డా. క్రాంతి కుమార్ చందా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డిలు తెలిపారు. ఫెలోషిప్‌కు ఎంపికై డా. క్రాంతి కుమార్ ప్రస్తుతం కేరళలోని కొచ్చిలో ప్రాజెక్టు సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. (సీఎంఎల్ఆర్ఇ) నవభారత్ విద్యార్థి ఈ విధంగా అత్యున్నత పెలోషిప్‌కు ఎంపికవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యున్నత స్థాయిలకు ఎంపికైయ్యారని తెలిచైర్మన్ నర్సింహారెడ్డి తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని కళాశాల కరస్పాండెంట్ జీవి. లింగారెడ్డి కోరారు. ఈ ఫెలోషిక్‌కు ఎంపికైన క్రాంతికుమార్‌ను డైరెక్టర్‌లు నర్సా రెడ్డి, సత్యనారాయణలు అభినందించారు.

## మోడీ సభకు తరలిన బిజెపి శ్రేణులు

**తుంగతుర్తి 08 ప్రభాతవార్త**

వరంగల్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు బిజెపి శ్రేణులు శనివారం వాహనాల్లో తరలివెళ్లారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి రావడం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. తరలివెళ్లిన వారిలో బిజెపి నాయకులు ఉప్పల లింగయ్య, గాజుల మహేందర్, నాగరాజు, ఉప్పుల వెంకన్న, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**బోనకల్ ప్రభాతవార్త:**

బోనకల్ మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు శనివారం బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజశేఖర్‌రెడ్డి పథకాలను గుర్తు చేసుకుంటూ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. మహానాయకుడు రాజశేఖర్‌రెడ్డి తెలుగు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారని, అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి స్వతహాగా వైద్యులు కావడంతో విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని, 108 వంటి అద్భుతాన్ని ఆవిష్కరించారని అన్నారు. అలాగే అన్నదాతల కష్టాన్ని గుర్తించి, వారికి సేవలు అందిస్తూ రైతు పక్షపాతి అయ్యారని అన్నారు. అదే బాటలో ప్రతి నాయకుడు నడుస్తున్నారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు పైడిపల్లి కిషోర్‌కుమార్, బోనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు భద్రు నాయక్, బోనకల్ సర్పంచ్ సైదా నాయక్, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వర్కర్ల సమ్మెకు సీపీఎం సంఘీభావం



**బోనకల్ ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ వర్కర్ల రాష్ట్ర వ్యాప్త సమ్మె మూడో రోజుకి చేరుకుంది. శనివారం సిపిఎం నాయకులు ఎండిఓ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావాన్ని తెలియజేశారు. సీఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలకు గురిచేసిన మీరు అధైర్య పడకుండా ఐక్యతతో మీ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని, మీకు తోడుగా మేము అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గుగులోతు పంతు, గుగులోతు నరేష్, సీఐటియు మండల కన్వీనర్ వీరబాబు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా జాలు, బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాధం, ముష్టికుంట సిపిఎం నాయకులు అప్పచారి, చిరునోముల సిపిఎం నాయకులు నిమ్మతోట ఖాన, నీలకంఠం రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**బోనకల్ ప్రభాతవార్త:**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్‌టిపి నాయకులు మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలంలో గల ముష్టికుంట్ల గ్రామంలో మండల నాయకులు షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ మధిర నియోజకవర్గం యూత్ అధ్యక్షులు గణపురపు మురళి హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి భౌతికంగా ప్రజలకు దూరమైన వారి మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. దీనికి ఆయన ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రిగా అందించి పాలనే నిదర్శనమని తెలిపారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజల మనస్సు చురగొన్నారన్నారు. దీనిలో భాగంగా రాజన్న సంక్షేమ పాలన అందించేందుకు వైఎస్ఆర్ ఆశయ సాధనకు ఆయన కుమార్తె వైఎస్ఆర్‌టిపిని స్థాపించారని ప్రజలు షర్మిలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్‌కే.మోలాలి, ఎస్‌కే.నబిషా, రామారావు, ముజుబుల్, యూత్ నాయకులు బోయిన గోపి, బాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



**బోనకల్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ సమస్యలను పరిష్కరించడానికి జూలై 10, 11 తేదీలలో నిరవదిక సమ్మెను నిర్వహించనున్నట్లు తెలంగాణ 2వ ఏఎన్ఎం యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ తెలిపారు. రాష్ట్ర వ్యాప్త ప్రచారంలో భాగంగా శనివారం చింతకాని, మధిర, బోనకల్ తదిరత మండలాల్లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్.విజయకుమారితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం రెండవ ఏఎన్ఎంలతో వెట్టి చాకిరి చేపిస్తుందని ఆరోపించారు. 8 గంటల పని విధానంతో సమా ఈ హక్కు కూడా తమకు వర్తించటం లేదన్నారు. ఒకే విద్యార్హత కలిగిన, ఒకే రకమైన పని చేస్తున్న పర్మినెంట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మధ్య జీతాలలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు నెలకు రూ.లక్ష వస్తే, తమకు కేవలం రూ.27,300 ఇస్తున్నారని ఆమె వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం 26.02.2016న విడుదల చేసిన జీవో నెంబర్ 16లో సెకండ్ ఏఎన్ఎంలను కూడా చేర్చి భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేషరతుగా రెగ్యులరేషన్ చేసే వరకు 100 శాతం గ్రాస్ శాలరీతో పాటు 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స, ఎవరైనా ఎఎన్ఎం మరణిస్తే 10 లోల ఎక్స్రేషియా, మఱనించిన వారి కుటుంబంలో అర్హతను బట్టి ఆరు నెలలలోపు కారుణ్య నియమాంకాలు లాంటివి తక్షణమే అమలు చేయాలని, ఏఐటియుసీ ఆధ్వర్యంలో జూలై 10, 11 తేదీలలో నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అందులో భాగంగానే జూలై 10వ తేదీ సోమవారం హైదరాబాద్‌లోని వైద్య ఆరోగ్యశాఖశ్రీ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించునున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని, రాఉషంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సిబ్బందికి మండల సర్పంచ్‌లసంఘీభావం



**బోనకల్ ప్రభాతవార్త:**

మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఉమ్మినేని బాబు, ఆళ్ళపాడు గ్రామసర్పంచ్ మర్రి తిరుపతిరావు, చీరునోముల సర్పంచ్ ములకరపు రవి గ్రామపంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామంలో కరోనా టైం గ్రామ పంచాయతీ సిబ్బంది చేసిన పనిని గుర్తించి వారిని ఉద్యోగులు గుర్తించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం ఎల్ గ్రామసర్పంచ్ ఉమ్మినేని బాబు గ్రామపంచాయతీ సిబ్బందికి పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది కోరుతున్నా విదంగా సిబ్బందికి 11వ పిఆర్‌సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ సమ్మెలో పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి అంతోటి రమేష్, లింగమూర్తి, దారా సురేష్, ఆముదాల రంగారావు, అంతోటి నాగేశ్వరరావు, షేక్ దస్తగిరి, తోటపల్లి శ్రీను, మరీదు లక్ష్మణ్, పిల్లలమర్రి సాంబశివరావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, పూజల శ్రీనివాసరావు, మరీదు పుల్లయ్య, మంద నాగరాజు, దారెల్లి జయరాజు, ఎన్నబోయిన నారాయణ, మల్లాది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం

జూలూరుపాడు, జూలై 8 - (ప్రభాతవార్త): ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి సారపాక వెళ్తూ తొలిసారిగా మండలానికి విచ్చేసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శనివారం జూలూరుపాడులో ఘన స్వాగతం పలికి బోకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక దీక్ష శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల న్యాయమైన కోర్కెలు ఈ ప్రభుత్వం తీర్చని యెడల రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మీ కోర్కెలు



తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎవరు అధైర్యపడాల్సిన పనిలేదని, ఉద్యోగ భద్రత జీతాలు పెంచడం ఇతర సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరం కనకయ్య, తుళ్లూరి బ్రహ్మయ్య, బానోత్ విజయ బాయి, ధరావత్ రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ములకలపల్లి, జూలై 8 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా వైఎస్ఆర్ చేసిన సేవలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, రైతుల సంక్షేమం కోసం వైఎస్ఆర్ చేపట్టిన పథకాలు మరువలేనివన్నారు. తొలుత కేసీఆర్ జయంతి సందర్భంగా కేకును కట్‌చేసి కాంగ్రెస్ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి, సూరయ్య, బండారు పోచాలు, గణపతి, తిరుపతిరెడ్డి, అంజి, పాలకుర్తి రత్నభూషణం, ఖాదర్‌బాబా, జహీర్, ముత్తయ్య, ఓబీసీ నాయకులు పుష్పాల హనుమంతు, కృష్ణ, మేకల రాజేష్, సంపత్, హరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జ్యోతిబసు జీవితం నేటి తరానికి ఆదర్శం

చండ్రుగొండ, జూలై 8 - (ప్రభాతవార్త):



కమ్యూనిస్టు దిగ్గజనేత కామ్రేడ్ జ్యోతిబసు జీవితం నేటి తరానికి ఆదర్శం అని సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు రామడుగు వెంకటాచారీ అన్నారు. రాయి రాజా అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతిబసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ రాజకీయాల్లోనే విశిష్ట నేతగా గుర్తింపు పొందారని, ప్రజా సంక్షేమానికి అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడని, 23 ఏళ్ల పాటు సీఎంగా కొనసాగిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు. పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, పోట్రు వీరభద్రం, నాగుల్ మీరా, అప్పారి నాగేశ్వరరావు, వల్లా కృష్ణయ్య, కొండా నరసింహారావు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జయంతి

మంచుపల్లి, జూలై 8 - (ప్రభాతవార్త):

దివంగత నేత, పేదల పెన్నిది, మడమ తిప్పని మాట తప్పని, మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని మంచుపల్లి మండలం పెనగడపలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అప్పా నాగరాజు, డాక్టర్ విజయ భాస్కర్, కల్తీ ఏడుకొండలు, మన్నే వెంకటేశ్వర్లు, ముత్తయ్య, నాడిచేరి కుమార్, ఉదయ్, అల్లి ప్రేమ్, బాజీ, కుంచం నాగయ్య, అల్లి రాంబాబు, తాపీ మేస్త్రీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## పేదల గుండెల్లో గూడు కట్టుకున్న వైఎస్సార్

మంచుపల్లి, జూలై 8 - (ప్రభాతవార్త):



ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గూడు కట్టుకొని నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టీపీసీసీ మెంబర్ నాగా సతారాములు అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, లింగం పిచ్చిరెడ్డి, మడిపల్లి శ్రీనివాసులు, బాలు, భద్రారావు, ఎండీ కరీం పాషా, ఆబిద్, భాగం మోహన్‌రావు, కొప్పుల శ్రీనివాసరెడ్డి, బానోత్ రామనాథం, చిమట నాగేశ్వరరావు, తిరుపతిరావు, నరసింహారావు, మూడ్ రాందాస్, చందర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వనమా పిచ్చయ్యకు కూనంనేని ఘన నివాళి

మంచుపల్లి, జూలై 8 - (ప్రభాతవార్త):



సీపీఐ సీనియర్ నాయకుడు, విద్యానగర్ ప్రాంత ప్రముఖులు వనమా పిచ్చయ్యకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఘన నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వనమా పిచ్చయ్య సంస్మరణ సభ శనివారం విద్యానగర్‌కాలనీలో జరిగింది. పిచ్చయ్య కుటుంబం ప్రజాసేవకే అంకితమయ్యారని, ప్రజలకు ఏ ఆపద వచ్చినా తామున్నామంటూ భరోసా కలిగించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, గుత్తుల సత్యనారాయణ, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, బానోత్ గోవిందు, దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

## వనమా పిచ్చయ్యకు నివాళులర్పించిన పోట్ల

మంచుపల్లి, జూలై 8 - (ప్రభాతవార్త):

మండలంలోని కమ్మవారి సత్రంలో వనమా పిచ్చయ్య దశదిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జేబీ శౌరీ, ఎల్‌డీఎం పినపాక కో ఆర్డినేటర్ మోత్కూరి ధర్మారావు, రావూరి నాగేశ్వరరావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, అల్లాడి నరసింహారావు, గద్దం రాజశేఖర్, అజ్మీరా సురేష్ నాయక్, సాంగు యాలాద్రి, ఉస్మాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌జయంతి వేడుకలు

జూలూరుపాడు, జూలై 8 - (ప్రభాతవార్త):



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి పక్కన ఉన్న వైఎస్ విగ్రహానికి సహకార సంఘ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల కష్టాలు కడతేర్చి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల్లో ఎప్పటికీ చిరస్థాయిలో నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్‌రావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, నర్వనేని పుల్లారావు, బి.కృష్ణయ్య, ధరావత్ రాంబాబు, ముత్తినేని రామయ్య, కృష్ణయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, లకావత్ లచ్చు, దుద్దుకూరి నరసింహారావు, పోతురాజు నాగరాజు, దూపాటి వెంకటరాజులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

కొత్తగూడెం, జూలై 8 - (ప్రభాతవార్త):

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కరించడం ద్వారా సమ్మెను నివారించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న నిరవధిక సమ్మె సందర్భంగా బస్టాండ్ సెంటర్ ఏర్పాటు చేసిన నిరసన శిబిరాన్ని శనివారం కూనంనేని సందర్శించి రాష్ట్ర సీపీఐ కౌన్సిల్ పక్షాన సంఘీభావం ప్రకటించారు. సుప్రీంకోర్టు సూచించిన సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే ఆదేశాలను ప్రభుత్వం గౌరవించి అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని, అధికారులు, కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై కార్మికులు బ్రతుకు సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని, మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు ఓ న్యాయం, పంచాయతీల్లో పనిచేస్తున్నా కార్మికులకు ఓ న్యాయమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, బానోత్ గోవిందు, రత్నకుమారి, పోలమూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం, జూలై 8 - ప్రభాతవార్త:* మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని బీజేపీ పాలిత, యూపీఏ అనుకూల రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. విభజన హామీలు నెరవేర్చని మోడీ తెలంగాణలో పర్యటించడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జీపీ కార్మికుల నిరసన శిబిరం నుంచి బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మోడీ పర్యటనను నిరసిస్తూ నినాదాలు చేశారు. మోడీ పర్యటనను నిరసిస్తూ నినాదాలు చేశారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు రాష్ట్రంలోని కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, బండెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, బానోత్ గోవిందు, రత్నకుమారి, పోలమూరి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ఓటమి ఎరుగని మహా యోధుడు వైఎస్ఆర్

**- ఎడవల్లి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి**

*కొత్తగూడెం టౌన్, జూలై 8 - ప్రభాతవార్త:*



ఓటమి ఎరుగని మహా యోధుడు వైఎస్ఆర్ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు నిర్వహించారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ప్రధాత వైఎస్సార్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎన్నికయ్యారని, పులివెందుల నియోజకవర్గం నుంచి ఆరు సార్లు విజయం సాధించారని, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నేతగా రెండు సార్లు, రాష్ట్ర ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పనిచేశారని అన్నారు. ఆయన సీఎంగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## సాయిచంద్‌కు నివాళులర్పించిన మాదిగ జేఏసీ

*కొత్తగూడెం టౌన్, జూలై 8 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతికి మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని గుర్రంగుడలో ఉన్న ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్, నరసింహారావు, గోపి, నరేష్, సురేందర్‌లు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు పంచాయతీ కార్మికుల అండగా నేనుంటా

*పాల్వంచ, జూలై 8 - ప్రభాతవార్త:*



సమస్యలు పరిష్కరించే వరకు పంచాయతీ కార్మికులకు అండగా ఉంటామని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. పాల్వంచలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్మికుల సమ్మె మూడవ రోజు జరుగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ శనివారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు అండగా నేనుంటానని భరోసానిచ్చారు. ప్రభుత్వం జీవోనంబర్ 51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని తీసుకొచినచందని వివిద రకాల కేటగిరిలను దెబ్బతీసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కాప శ్రీనివాసరావు, మధు, బట్టు మురళి, కుమార్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా వైఎస్ జయంతి

*పాల్వంచ, జూలై 8 - ప్రభాతవార్త:*



దివంగత డాక్టర్ వైఎస్సార్ జయంతి కార్యక్రమం సందర్భంగా పాల్వంచలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానిగా చేయాలన్న వైఎస్సార్ చివరికోరికను నెరవేర్చడమే మనం వైఎస్సార్‌కు అర్పించే నిజమైన నివాళి అని, దివంగత ముఖ్యమంత్రి డఆక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చూపించిన మార్గంలో ఆయన వేసిన బాటలో కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని, ఈ నాటి సమాజానికి కావాల్సిన అవసరాలను ఆనాడే గుర్తించిన డాక్టర్ వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, జలీల్, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, రాంబాబు, సూర్యకిరణ్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు అండగా ఉంటాం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, జూలై 8 - ప్రభాతవార్త:*



పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు పూర్తిగా అండగా ఉంటామని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద 3వ రోజు కొనసాగిస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతీ ఆదివారం సెలవు దినం ప్రకటించాలని, పండుగలకు సెలవు ఇవ్వాలని, 11వ పీఆర్‌సీ ప్రకారం ప్రతీ కార్మికులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాల కోసం రూ.30 వేలు ఇవ్వాలని, జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ప్రత్యక్ష కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. మల్లికార్జున్‌రావు, చిలకబత్తిని వీరయ్య, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, ఆసేఎంబ్లీ అధ్యక్షురాలు కోలా మల్లికా, కేతిని కుమారి, వసుంధర పాల్గొన్నారు.

## బ్రాహ్మణ గర్జన సభకు తరలిరావాలి

*కొత్తగూడెం టౌన్, జూలై 8 - ప్రభాతవార్త:* ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో జరిగే బ్రాహ్మణ గర్జన మహాసభకు జిల్లానలుమూలల నుంచి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి సభను జయప్రదం చేయాలని కొత్తగూడెం బ్రాహ్మణ సమాఖ్య కార్యదర్శి రహణమూర్తి, కోశాధికారి ఉమామహేశ్వరరావు కోరారు. బ్రాహ్మణ గర్జన సభ ప్రచారంలో భాగంగా విద్యానగర్‌లో శనివారం వేద విద్యా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మహాసభలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులపై చర్చించి ప్రభుత్వానికి నివేదించడం ద్వారా సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణార్జున్‌రావు, రామచంద్రారావు, సత్యనారాయణ, రాంప్రసాద్, కుమార్‌లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం

*కొత్తగూడెం టౌన్, జూలై 8 - ప్రభాతవార్త:*



సెక్రటేరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పోరేట్‌లో వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేసి పదవీ విరమణ పొందిన క్లరికల్ సిబ్బంది కే.శ్రీనివాసచారీ, కనకరాజు, లక్ష్మీపతి, యూసుఫ్ ఖాన్, రాంబాబులను ఘనంగా సన్మానించారు. క్లరికల్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి, అసోసియేషన్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని వక్తలు దశదిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాంసింగ్, నామ శ్రీనివాసరావు, జీవీ కృష్ణారెడ్డి, జయరాజ్, వెంకటేశ్వర్లు, గణేష్, సుందర్‌రావు, శ్యాముల్ రాజు, రమేష్, రఘురాంలు పాల్గొన్నారు.

## జీకేవోసీని సందర్శించిన ఎండీ రజాక్

*కొత్తగూడెం, జూలై 8 - ప్రభాతవార్త:* సింగరేని కొత్తగూడెం ఏరియాలోని జీకేవోసీ క్వారీని టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ నాగరాజు, నాయకులు, కార్మికులతో కలిసి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పరిశీలించారు. అక్కడి ఓసీ క్వారీ నిల్వలను బొగ్గు నిక్షేపాలు, ఇతరత్రా విషయాలు పరిశీలించారు. కార్మికులతో మాట్లాడారు. కార్మికుల బదిలీలు, ఇతర విషయాలపై పీవో శ్రీరమేష్, మేనేజర్ మురళీలను కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సదానందం, కనకం కుమారస్వామి, గోపు కుమారస్వామి, భీముడు, విప్లవరెడ్డి, గణేష్, జి.శ్రీనివాస్, రామారావు, కలవల శ్రీనివాస్, భద్రయ్య, ప్రభాకర్, రవీందర్‌లు పాల్గొన్నారు.



# ముంపు కాలనీలలో సీపీఎం పాదయాత్ర

**-పాదయాత్రను ప్రారంభించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్**

**-సంఘీభావం తెలిపిన పట్టణ ప్రముఖులు పాకల దుర్గాప్రసాద్**

**-పాదయాత్రకు మద్దతు తెలిపిన సీపీఐ, టీడీపీ,సామాజిక సంఘాలు**



భద్రాచలం ప్రభాతవార్త:

గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ముంపు కాలనీలలో సిపిఎం పాదయాత్ర ప్రారంభం అయింది. పాదయాత్ర ప్రారంభ సభ ఏఎంసీ కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ ప్రారంభ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్యలు ప్రసంగించారు. పోలవరం ముంపు నుండి భద్రాచలానికి ప్రమాదం పొంచి ఉన్నదని సీపీఎం పార్టీ 2007లోనే హెచ్చరించినా పాలకవర్గాలు పెడచెవిన పెట్టాయని విమర్శించారు. గత సవంత్సరం వరదలు భద్రాచలం పట్టణ ప్రజలను భయాందోళనకు గురిచేశాయని అన్నారు. ప్రజల సందర్భంగా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి సైతం వచ్చి భద్రాచలం రక్షణకు చర్యలు చేపడతామని మాటలు మాత్రమే చెప్పి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. భద్రాచలంలో గెలిచిన అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు భద్రాచలం ముంపు విషయంలో నోరు మెదపకపోవడం సరైనది కాదని అన్నారు. గతంలో గెలిచిన సీపీఎం ప్రజా ప్రతినిధులు వరదల సమయంలో ముంపు ప్రాంతాలను అంటిపెట్టుకొని ఉండి ప్రజలకు అండగా నిలిచేవారని, నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు కాబట్టి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చించి, భద్రాచలం ముంపు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణం గోదావరి కలకట్టను మరమ్మత్తులు చేయాలని, కట్టకు ఉన్న స్లూ ఈజ్‌లు రిపేరు చేయించి సమర్ధవంతమైన మోటార్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొదటి రోజు పాదయాత్ర ముంపు కాలనీలు ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్త కాలనీ, రెవెన్యూ కాలనీ, అయ్యప్ప కాలనీలలో కొనసాగింది. పాదయాత్రకు బృందంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, ఎం.రేణుక, సున్నం గంగా, బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, నాదెల్ల లీలావతిలు ఉన్నారు. ప్రారంభ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, ఎంబి.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, దొడ్డ రవికుమార్, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, ఉస్తేల జ్యోతి, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చేగుండి శ్రీనివాస్, ఎస్.రామకృష్ణ, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, సిహెచ్.మాధవరావు, డి.ఫిరోజ్, జి.లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో వందలాది మంది కార్యకర్తలు నడిచారు.

**-పాదయాత్రకు సంఘీభావాల వెల్లువ :** సిపిఎం ముంపు కాలనీల పాదయాత్రకు పట్టణ ప్రముఖులు సేవ్ భద్రాద్రి అధ్యక్షులు పాకల దుర్గాప్రసాద్, లయన్స్ క్లబ్ పట్టణ నాయకులు పల్లంటి దేశప్ప, మాల మహానాడు జిల్ల కార్యదర్శి అల్లాడి పాల్‌రాజ్, ఆర్ఎంపీ డాక్టర్ నాగరాజు బృందం సంఘీభావం తెలియజేశారు.

**-పాదయాత్రకు సిపిఐ, టీడీపీ మద్దతు :** ముంపు కాలనీలా సమస్య పరిష్కారం కోసం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ చేపట్టిన పాదయాత్రకు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అజీమ్ లు తమ మద్దతును తెలియజేశారు.

# “ఆదర్శంగా” నిర్మించారు ..

**-దుమ్ముగూడెంలో సీఎస్ఐ పాఠశాల భవన నిర్మాణాన్ని పునఃనిర్మించిన పూర్వ విద్యార్థులు**

**-నేడు ప్రారంభానికి సిద్ధమైన సీఎస్ఐ నూతన పాఠశాల భవనం**

**-పూర్వ విద్యార్థుల కృషిని అభినందిస్తున్న గ్రామపెద్దలు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ఆ పూర్వ విద్యార్థులు అందరికి ఆదర్శంగా నిలిచారు. తాము చిన్ననాడు అక్షరాలు నేర్చుకున్న ప్రాథమిక పాఠశాల కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకుని స్థానిక విద్యార్థులు అక్షరబుద్దులు నేర్చుకునేందుకు నిలువ నీడ లేక అనేక ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల పునఃనిర్మాణానికి చెయ్యి చెయ్యి కలిపి అడుగులు వేశారు. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల కొన్ని సంవత్సరాల క్రితం శిథిలావస్థమైంది. ఎప్పుడో ఆ పాఠశాలలో చదువుకుని పాఠశాల పరిస్థితిని చూసి చలించిన పూర్వ విద్యార్థులైన యామాని శణ్ముఖరావు, ఎం.డీ.జానిపాషా, కే.సూర్యప్రకాషరావు (రాము), భాగ్యలక్ష్మీ, కందుకూరి సత్యగణేష్, చిరసాని దుర్గారావు, లగడపాటి రమేష్, సీ.హెచ్.సౌజన్య తదితర మిత్రులందరూ కలిసి పాఠశాల భవన నిర్మాణానికి నడుం బిగించారు. దీంతో సుమారు రూ.10లక్షలు నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. 1800ల 53వ సంవత్సరం నుండి బ్రిటిష్ హయాం నుండి ఉన్న సీఎస్ఐ పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. వేలసంఖ్యలో విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని వివిధ రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించారు. అంత చరిత్ర కలిగిన పాఠశాల నేడు శిథిలావస్థకు చేరడంతో పూర్వ విద్యార్థులందరూ కలిసి నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. అట్టి భవనం ఆదివారం వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులచే ప్రారంభించనున్నారు. పాఠశాల నిర్మించడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, బెంచీలు, నోట్ పుస్తకాలు, తదితర మౌళిక సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల పునఃనిర్మించడాన్ని పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# జననేతకు ఘన నివాళి అర్పించిన చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ

చర్ల ప్రభాతవార్త:

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా అభిమాన నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా చర్ల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత కోదండ రామయ్య, ఎంపీటీసీ మడకం పద్మ, ఇందల బుచ్చిబాబు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అలవాల బాలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సల్మాన్‌రాజు, సుందరి సురేష్, పుల్లారావు, శివ ప్రసాద్, బైరెడ్డి జగదీష్, పరిటాల సంతోష్, వెంకట్, సుధాకర్, భాస్కర్, భద్రం, సత్తిబాబు, విద్య సాగర్, రూంజా రాజా తదితరులు పాల్గొన్నారు.



# పోటీ కార్మికులను పెట్టి పొట్ట కొట్టొద్దు ...

**-పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్మికులుగా పనిచేస్తున్న వారికి పోటీగా పోటీ కార్మికులను పెట్టి వారి పొట్టను కొట్టవద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి, కోశాధికారి జీ.పద్మలు అన్నారు. గత కొన్ని రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిభిరాన్ని లక్ష్మీనగరంలో సందర్శించి కార్మికులతో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అసలు కార్మికులకు రోజుకు రూ.300లే చెల్లించి పోటీ కార్మికులకు రూ.1000లు చెల్లించడం .. ఇదేమీ న్యాయమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోటీ కార్మికులను పెట్టి అసలైన కార్మికుల పొట్ట కొడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్న కుట్రలు మానుకోవాలని, పంచాయతీ కార్మికులు ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి రూ.10లక్షల పరిహారం చెల్లించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జనాభా లెక్కల ప్రకారం కార్మికుల సంఖ్యను పెంచాలని, బిల్ కలెక్టర్‌లు, కారోబార్‌లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు పరిష్కారం చూపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు తోకల నరేష్, భవాని, జానకి, రేవతి, వెంకటేశ్, కన్నయ్య, వెంకేటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం పాత మార్కెట్ నందు వైఎస్ఆర్ విగ్రహానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డా.తెల్లం వెంకట్రావు అనుచరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు బొంబోతుల రాజీవ్ మాట్లాడుతూ.. అలాగే వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు చుక్కా సుధాకర్, చీపుర్ల శ్రీనివాస్, ఎస్‌కే.రహీం, యూత్ నాయకులు ఆకుల వెంకట్, మాచినేని భాను, ఆర్కే అలియాస్ రామకృష్ణ, సాయి నాయక్, వేణు, జయంత్ నాయక్, ఎలక్ట్రీషన్ యూనియన్ చిన్న, గాంధీ, నాగేంద్ర, సాయిరాం, భరత్, రవి, చారి, జె.శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రసాద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఉన్న పెండింగ్ బిల్లు విడుదల చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

జిల్లాలో సహా రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వాన్ని వెంటనే విడుదల చేసి హాస్టలను సజావుగా సాగేలా చూడాలని హాస్టల్స్‌ని మూసి వేసే పరిస్థితి నివారించాలని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీఎస్‌డీయు) భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్ చేశారు. జిల్లాలో ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో 31 పిఎంహెచ్ కాలేజీ హాస్టల్‌లో 25 జనరల్ హాస్టల్‌ల్లో, 15 ఉన్నది విద్యా సంవత్సరం ప్రారంభం మొదలైందని, గత సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇప్పటికి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు కిరాణా, కూరగాయాల షాపు వద్ద నుండి అప్పులు తెచ్చి విద్యార్దులకు విద్య గత సంవత్సరాన్ని ముగించారని, ఇప్పటివరకు బిల్లులు రాక షాపు యజమానులు వార్డెన్‌ను, ప్రధానోపాధ్యాయులను ఇబ్బందులు పెడుతున్నారని, వారి ఫోన్లు ఎత్తకపోతే నేరుగా హాస్టల్ వద్దకే వస్తున్నారని, ఏం చేయాలో అర్ధం కాని పరిస్థితిలో వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు లబోదిబోమంటున్నారని, పేద విద్యార్థులు ఆశ్రమ పాఠశాల ఆధారంగా వేల మంది విద్యార్థులు చదువును కొనసాగిస్తున్నారని, బిల్లులు రాకుండా ఉంటే హాస్టల్ విద్యార్థులను రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, హాస్టల్స్‌ని మూసివేసే ప్రమాదం కూడా ఉంటుందని, జిల్లాలో ఎస్టీ హాస్టల్స్ మొత్తం 76 హాస్టల్స్ ఉన్నాయని, హాస్టల్స్‌ని మూసి వేసే పరిస్థితి ఏర్పడితే హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మునిగేలా శివ ప్రశాంత్ పీడీఎస్‌యు భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్ చేశారు.

# అండగా ఉంటా అభివృద్ధి చేస్తా

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముత్యాలమ్మనగర్, సమితి సింగారం గ్రామపంచాయతీలకు చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరడంతో అందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, సర్పంచ్ జంపేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.




## సర్వజ్ఞలో మెహంది వేడుకలు

ఖమ్మంవిద్యా విభాగం, జూలై 08, ప్రభాతవార్త :



స్థానిక వీడియోస్ కాలనీలోని సర్వజనఃః పాఠశాలలో శనివారం మెహంది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెహంది పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె నీలిమా మాట్లాడుతూ... ఆషాడమాసంలో తల్లులు తమ పిల్లకు గోరింటాకు పెట్టి మురిసిపోతుంటారని, ఐతే ఇది కేవలం అందంగా కనిపించేందుకు మాత్రమే కాదని గోరింటాకు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. గోరింటాకు వేడిని తగ్గించే గుణం ఉంటుందని, అంతే కాకుండా రోగ నిరోధక శక్తి పెంచి రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందని వివరించారు. గోరింటాకు మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండ లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, కె నీలిమా, పాఠశాల ప్రిన్సిపాల్ కె మానసా, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ రూమ్స్ ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో రూ.8.85 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రీన్ రూమ్స్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శనివారం శనివారం ప్రారంభించారు. అదేవిధంగా పీవీ కాలనీ ఎంపీ క్వార్టర్స్ నందు 1.27 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పార్కింగ్ షెడ్‌లకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం నూతనంగా రూ.80లక్షల వ్యయంతో కోడిపుంజుల వాగుపై నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఈ.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, నర్సి రెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్, ప్రవీన్, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకులు వి.ప్రభాకర్‌రావు, కాపా శివాజీ, అశోక్, జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, పెన్సిల్‌లు పంపిణీ

**-పంపిణీ చేసిన మేయర్ నీరజ, ఫ్లోర్ లీడర్ కృష్ణ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం సిటీ-04 ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాజీపురలోని హై స్కూల్ పిల్లలకు స్కూల్ కిట్స్ బ్యాగులు, పెన్సిల్‌లను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగర బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ ముఖ్యఅతిథిలుగా పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ స్కూల్‌తోపాటు మరో 300 మంది విద్యార్థులకు గవర్నమెంట్ హైస్కూల్ పాండురంగాపురం, ప్రైమరీ స్కూల్ నిజాంపేట జమ్మిబండ ప్రక్కన గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ బీకే బజార్ గవర్నమెంట్ స్కూల్ ప్రకాశ్ నగర్ స్కూల్ నందు ఖమ్మం సిటీ -4 ఆర్గనైజేషన్ సభ్యులు పొన్నెకంటి హరిప్రియ, వల్లపు దాసు సాయితేజ, భోగ రోషిణి, జశ్వంత్, అనిల్‌కుమార్, ప్రసాద్, రామ్ రధన్ తదితరులు పాల్గొని, పంపిణీ చేశారు.

## కార్మికులకు మెరుగైన వైద్య సేవల కోసం నిమ్స్‌లో ప్రత్యేక కౌంటర్లు

**- ప్రారంభించిన డైరెక్టర్ బలరాం, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప**

కొత్తగూడెం, జూలై 8 - ప్రభాతవార్త:



సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సేవల కోసం హైదరాబాద్‌లోని నిజామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఈ కౌంటర్లను డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) బలరాం, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, జీఎం (కో ఆర్డినేషన్) ఎం.సురేష్‌లు ప్రారంభించారు. ఔట్ పేషెంట్ బ్లాక్, మిలీనియం బ్లాక్, స్పెషాలిటీ బ్లాక్‌లలో సింగరేణీయుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓపీ కౌంటర్లను ప్రారంభించారు. మెరుగైన వైద్య సేవల కోసం సింగరేణి ద్వారా రిఫర్ చేయబడిన సింగరేణి కార్మికులు, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల కలిగిన విశ్రాంత కార్మికులు అడ్మిషన్ కౌంటర్ల వద్ద మిగిలిన రోగులతో పాటు క్యూలో ఎక్కువ సేపు వేచి చూసే అవసరం లేకుండా నేరుగా డాక్టర్లను సంప్రదించేందుకు లేదా అడ్మిట్ అయ్యేందుకు ఈ ప్రత్యేక సింగరేణి కౌంటర్లను తెరిచినట్లు నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్, డిప్యూటీ సీఎంవో డాక్టర్ బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 8 - ప్రభాతవార్త: నూతనంగా కొత్తగూడెం ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.శాలెంరాజును శనివారం సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వీరన్న, వాంకుడోత్ హీరాలాల్, వై.శ్రీనివాస్, లింగ, భూక్యా వెంకటరాం, శంకర్, దరియాసింగ్, మేఘనాథ్, బాబులాల్ పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాస ఉపన్యాసం

ఖమ్మంవిద్యా విభాగం, జూలై 08, ప్రభాతవార్త :



ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసపై విద్యార్థినీలకు పలు సూచనలు, సలహాలు చేశారు. శనివారం స్వామి వినశ్వలానందాజి మహారాజ్ విజయవాడ, బేలూరు మఠ్ ప్రతినిధి విద్యార్థినులకు స్వామి వివేకానంద జీవిత విశేషాలను తెలిపారు. భారతదేశాన్ని జాగృతం చేయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాడులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా వాదనల పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. వివేకానందుని ఉపన్యాసాలను యువత చదవాలని కోరారు. వాటిని చదవడం వల్ల ఆత్మబలం, బుద్దిబలం, మయానసిక బలం, ఆధ్యాత్మిక బలం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల ప్రిన్సిల్ డా॥ బి గోపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై.ఎస్.జయంతి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై.ఎస్.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు మలు చేసిన మహానాయకుడు వై.ఎస్.అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు దర్శి సాంబశివరావు, అన్నె నారాయణమూర్తి, లంకా శివ, కనుబుద్ది దేవా, సోడి చంటి, గుమ్మడి శ్రీను, కణితి సమ్మయ్య, లంకా సంపత్, మైసా చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు.




## రోడ్డుప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

అశ్వాపురం,జూలై08,ప్రభాతవార్త.



ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు,లారీ ఢీకొన్న ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి 12.30గంటలకు మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై మండలపరిధిలోని మంచికంటినగర్‌లో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలప్రకారం గుంటూరు వెళ్తున్న వరంగల్-2డిపోకు చెందిన సూపర్‌లక్జరీ బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో బస్సు డ్రైవర్ కునుసోత్ భీమ్‌లాల్(55)అక్కడికక్కడే మృతిచెందగా మరో 15మంది ప్రయాణీకులకు గాయాలయ్యాయి.ప్రమాదవిషయం తెలుసుకున్న ఎస్సై సురేష్ తనసిబ్బందితో ప్రమాదస్థలానికి చేరుకొని గాయపడినవారిని బస్సు నుండి కిందకుదించి రెండు 108వాహనాలు పోలీసు వాహనంలో మణుగూరు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.శనివారం ఉదయం బస్సు డ్రైవర్ మృతదేహాన్ని అంబులెన్స్‌లో హన్మకొండకు తరలించారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



దివంగత ముఖ్యమంత్రి మహానేత డా.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచి పెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు,బైరెశెట్టి రామారావు,నాగబండి వెంకటేశ్వర్లు కునుసోత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక కార్మికులను అడ్డుకున్న పంచాయతీ కార్మికులు

అశ్వాపురం,జూలై08,ప్రభాతవార్త.



పంచాయతీ కార్మకులు గత మూడురోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో అశ్వాపురం ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్ తాత్కాలికంగా పనులు చేసేందుకు తుమ్మలచెరువు నుండి పదిమంది కార్మికులను తీసుకొనిరాగా,వారిని సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు ఎంపీపీ ముత్తినేని సుజాత,సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు మద్దతుతో అడ్డుకున్నారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేనంతవరకు సమ్మె విరమించేదిలేదని స్పష్టం చేశారు.సమ్మెలో 24పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు

అశ్వాపురం,జూలై08,ప్రభాతవార్త.

దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బట్టీలగుంపు సర్పంచ్ బట్ట సత్యనారాయణ కేక్ కట్‌చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బచ్చు వెంకటరమణ, మచ్చా నర్సింహారావు,మానాది సైదులు, యూత్ అధ్యక్షుడు బొల్లినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో : రామచంద్రాపురంలో



వున్న వైఎస్సార్ విగ్రహానికి ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య,పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,నెల్లిపాక ప్రాథమిక వ వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,ఓరుగంటి రమేష్,వేములపల్లి రమేష్,బూరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మోడీ గో బ్యాక్ అంటూ మణుగూరు ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఆవుల నాగరాజు, శ్రీనివాస్, మేకల ఈశ్వర్, కృష్ణమూర్తి, నరహరి, కుమారస్వామి, సత్యనారాయణ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు శనివారం దాన ధర్మ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి కన్వేయిన్స్ డ్రైవర్ సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు సింగరేణి కన్వేయిన్స్ డ్రైవర్స్ అసోషియేషన్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.అన్వర్‌ఖాన్, ఉపాధ్యక్షులుగా బి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వి.రాము, సహాయ కార్యదర్శిగా బి.శ్రీనివాసగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మధుసూదన్‌రావులను ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ఆఫీస్ బెరర్స్ రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీను, సుభాని, సురేందర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :

మణుగూరు పట్టణంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు క్యాంపు ఆఫీసులో మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. వైఎస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచ్‌లు పుచ్చకాయల శంకర్, కనకయ్య, బాజీ, తరుణ్‌రెడ్డి, వెంకట్రావ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, తాటి బిక్షం, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వీడాలి

అశ్వాపురం,జూలై08,ప్రభాతవార్త.

పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు,జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గత మూడురోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. శనివారం ఆయన అశ్వాపురంలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని,ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని సమ్మెచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.పంచాయతీ




కార్మికుల శ్రమ ఫలితంగా రాష్ట్రానికి అనేక స్వచ్ఛ అవార్డులు వచ్చాయని,సఫాయన్న నీకు సలామన్న అని ప్రశంసిస్తున్న కేసీఆర్‌కు వారి శ్రమకు తగిన ఫలితం అందించాలని గుర్తించకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.శిబిరాన్ని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ మండల నాయకులు కాంపాటి జీవన్,ఇఫ్టూ మణుగూరు ఏరియా నాయకులు రాజశేఖర్‌రెడ్డి సందర్శించి సంఘీబావం ప్రకటించారు.

సమ్మెకు సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మద్దతు : పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మణుగూరు సబ్‌డివిజన్ నాయకులు పావురాల లాలయ్య,నల్లమోతు నాగయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలలో పనిచేస్తున్న 60వేల మంది కార్మికులు మూడు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉన్నాడా..? అని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. అనురాధ ప్రశ్నించారు. టేకులపల్లిలో శనివారం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సమ్మెను విరమించపచేయాలని ఆమే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు జే. సీతారామయ్య, ఇఫ్టూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, మండల కార్యదర్శి జె. సుందర్, పివైఎల్ రాష్ట్ర సహాయకార్యదర్శి నోముల భానుచందర్, జేఏసీ కన్వీనర్ ఎర్రయ్య, వెంకటచారి, ఆశోక్, భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు అద్యక్షుడుగా వెంకటేశ్వర్లు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని పెగళ్లపాడు పంచాయతీ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించినట్లు శనివారం తెలిపారు. సంక్షేమ సంఘం అద్యక్షుడిగా కంది వెంకటేశ్వర్లు,గ్రామ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ శ్రీనివాసరావు, ఉపాద్యాక్షులు యాసా నాగేశ్వరరావు,జనరల్ సెక్రటరీ పాశం హరినాథ్,కోశాధికారి అప్పికట్ల హనుమంతరావు, సహయకార్యదర్శి బండ్ల కృష్ణ, హన్మకొండ రామయ్య, లక్కినేని సత్యం, పసుపులేటి అప్పారావు, ముప్పిడి వెంకట్ నాయుడు, నర్సింగ్ నాగేశ్వరావులను సంఘం సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ముత్యాలంపాడు గ్రామంలోని అంజేయ ఆలయం వద్ద మండల అద్యక్షుడు లక్కినేని వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్కినేని శ్యాం, లక్కినేని మురళి, లక్కినేని రంగా, లక్కినేని కృష్ణ, నిర్సింగ్ రవి, గంగారపు కోటేశ్వరావు,నారం దాస్ కోటయ్య, సంపత్, వెంకటేశ్వర్లు, దోర్నాల శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగ నేత జయంతి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
దివంగనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. బోడు ఎక్స్ రోడ్ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అద్యక్షుడు భూక్య దేవానాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు దళ్‌సింగ్, మండల మహిళ అద్యక్షులురాలు ఆకారపు స్వప్న, వీసం శ్రీనివాసరావు, భద్రునాయక్, చింత కళ్యాణ్, భూక్య ధర్మ, లావుడ్యా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు పలు డిమాండ్లతో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషతన కార్యాలయం ముందు సమ్మె చేస్నుత్న కార్మికుల వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపి మాట్లాడారు. న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాడెం సామ్రాట్, పులి సైదులు, దొడ్డా డానియేల్, ఎట్టి హరికృష్ణ, సుదర్శన్‌కోరి, జాఫర్, అరెం కిరణ్, పూనెం శ్రీరాములు, అజ్మీర రవి, మహబూబ్, ధన్‌సింగ్, బానోత్ శ్రీను, భూక్యా వీరన్న, పూనెం మధు, మోకాళ్ల పాపారావు, నిర్మల, అలెం రవి, కాయం రమేష్‌లు పాల్గొన్నారు.

## కేవోసి భద్రతా అవగాహన



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
కోయగూడెం ఉపరితల గనిలో శనివారం భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సౌరబ్ సుమన్ మాట్లాడారు. ప్రతి ఉద్యోగి రక్షణపై అవగాహన కల్పించారు. తప్పని సరిగా రక్షణ సుత్రాలను పాటించాలని,ప్రమాద రహిత ఉత్పత్తిని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో రక్షణాధికారి, కెఎస్ఎన్ రాజు, డిప్యూటి మేనేజర్లు, రవికుమార్, ఉండు బ్రహ్మం, ఇంజనీర్ నాగశేషు, ఆశోక్, ఫీట్ సెక్రటరీ ఆర్, ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ గోబ్యాక్ అంటూ సిపిఐ నిరసన



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై8, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశావని వస్తున్నావని మోడీ గో బ్యాక్ అంటూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కుపరిశ్రమను ఎందుకు నెలకొల్పలేదన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని గత 40ఏళ్లుగా సిపిఐ పోరాటం చేస్తుంటే 20వేల కోట్ల కోచ్‌ఫ్యాక్టరీ గుజరాత్‌కు తరలించి కేవలం 500కోట్ల మామూలు పరిశ్రమ నెలకొల్పడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అన్నారు. గిరిజన యూనివర్సిటీ ఊసే లేదన్నారు. గతంలో పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ పోరాటాన్ని అవమానించి ఇప్పుడు తెలంగాణకు ఏ విధంగా వస్తున్నావని ప్రశ్నించారు. ఓట్ల కోసమే మోడి తెలంగాణపై కపటప్రేమ చూపిస్తున్నారని అన్నారు. వరంగల్‌లో అరెస్ట్ చేసిన సిపిఐ నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, శ్రావణ్, శంకర్, రవీందర్, నాగార్జున, కురాకుల పాల్, చంద్రబోస్, అశోక్, బాలు తదితరులు పాల్గొన్నారు.




## బోనాల పండుగకు సిద్ధమైన కాళీమాత దేవాలయం





**ఇల్లెందు/ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక. ఏటా ఆషాడమాసంలో నిర్వహించే బోనాలు ఇల్లెందు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో చెరువు కట్ట సమీపాన ఉన్న కాళీమాత దేవాలయంలో ఏటా ఆషాడమాసంలో ఓ ఆదివారం బోనాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. పట్టణంలోని ప్రతి మహిళ కుటుంబ సమేతంగా బోనమెత్తి అమ్మవారికి సమర్పించుకుంటారు. అందుకు గాను ఈ ఆదివారం అనగా 9వ తేదీన ఆషాడ మాసం బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు పోచమ్మ వాగు నుంచి బోనాలు ప్రారంభమై, ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. కాళీమాత బోనాల సందర్భంగా ఈ ఏడాది పోతరాజు విన్యాసాలు, శివశక్తుల ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మున్సిపాలిటీ పాలక వర్గం కూడా ఆలయం వద్ద తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## మాజీ జెడ్పీటీసీపై కేసు అక్రమం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని ఇల్లెందు పట్టణ యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల పండితాపురంలో జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గొడవలో అక్కడ మల్లిబాబుయాదవ్ లేకున్నా, అతనిపై హత్యాయత్నం కేసు పెట్టడం అక్రమమని, యాదవుల కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి మల్లిబాబుయాదవ్ అని, యాదవుల సమస్య కొరకు పనిచేసే నాయకుడు మల్లిబాబు యాదవ్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని వారు కోరారు. ఇల్లెందు పట్టణ యాదవ సంఘం కమిటీ సభ్యులు మేకల మల్లేష్‌యాదవ్, బయ్య వరప్రసాద్ యాదవ్, పెరుగు కోటేశ్వరరావు యాదవ్, నిమ్మల రాములు యాదవ్, యాదగిరి యాదవ్, ఉడత ఐలయ్య యాదవ్, కాసాని హరిప్రసాద్ యాదవ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇల్లెందులో వైఎస్ఆర్‌కు ఘన నివాళి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**



దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు. . నియోజకవర్గ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైఎస్ఆర్ అడుగు జాడల్లో నడిచి వారి ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి వైఎస్ఆర్ కలలు కన్న ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిద్దామన్నారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తాడెం సామ్రాట్, పులి సైదులు, దొడ్డా డానియేల్, నాయకులు ఎట్టి హరికృష్ణ, సుదర్శన్‌కోరి, పూనెం శ్రీరాములు, జాఫర్, దనసరి స్రవంతి, రాజు, ఎస్‌కె పక్రుద్దీన్, మసూద్, అజ్మీర రవి, ధన్‌సింగ్, ఆవుదుర్తి శంకర్, జెట్టి కిశోర్, సైద్‌మియా, ఐజాక్, లింగంపల్లి శ్రీనివాస్, మహబూబ్, నారాయణ, లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి ఈశ్వర్‌గౌడ్, జీవీ భద్రం, గడ్డి శ్రీను, గూడ బాబూరావు, పోశం, వీరన్న, శ్రీను, రామారావు, వాసుదేవ్, మధు, నిర్మల, యశ్వంత్, పాపారావు, శ్రీహరి, ప్రసాద్, రాజు, బాబు, రాజయ్య, రమేష్, రవి పాల్గొన్నారు.

# 'మేమంతా ఒక్కటే....కలిసే సాధిస్తాం '

## రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలో జోష్ నింపిన ఆశావహులు

*దమ్మపేటరూరల్,జులై 8 (ప్రభాతవార్త :*

కాంగ్రెస్ లో వర్గపోరు ఎక్కువుగా ఉంటుందని, అది వాళ్ళలో వారికే నష్టం కలిగిస్తుందనే అభిప్రాయం ప్రతి ఒక్కరిలో ధృడంగా ఉన్న క్రమంలో పార్టీకి ఎటువంటి నష్టం కలిగించమనే అభిప్రాయంతో " మేమంతా ఒక్కటే - కలిసే ఈ నియోజకవర్గాన్ని సాధిస్తాం " అంటూ నియోజకవర్గానికి కాంగ్రెస్ టిక్కెట్ ఆశిస్తున్న ఆశావహులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కలయిక చివరివరకు కొనసాగుతుందన్నారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలలో నూతన ఉత్సాహం నిండింది. దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న పలువురు నాయకులు మండలకేంద్రానికి చేరుకోవడంతో కాంగ్రెస్ అభిమానుల్లో, కార్యకర్తలలో జోష్ నిండింది. తోటి



నాయకులు వచ్చేంతవరకు ఎదురుచూసి అందరూ ఒకే వేదికపైకి వచ్చిన తర్వాతనే జయంతి ఉత్సవాలు జరపడం గమనార్హం. గత కొంత కాలం క్రితం వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేరిననాటి నుండి కార్యకర్తలను కలుస్తూ తన సేవలను పార్టీకి అందజేస్తున్నారు. అదే విదంగా వగ్గెల మిత్రసేనకు మరవరాలుగా పూజ కార్యకర్తలకు బాసటగా నిలుస్తూ, కాంగ్రెస్ జెండా పట్టి కాంగ్రెస్ ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాల గురించి పలువురికి తెలియజేస్తూ ముందుకుసాగుతున్న పరిస్థితి. ములకపల్లి జడ్‌పిటిసి కాంగ్రెస్ నాయకులు సున్నం నాగమణి. ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలలో ఎండగడుతూ ప్రజలమధ్యలో స్థానం సాధించారు.

అశ్వారావుపేట మొదటి సారిగా నియోజకవర్గం ఏర్పాటు ఐన తర్వాత ,ఈ ప్రాంతంలో టిఆర్ఎస్ గులాబీ జెండా ఎగురని రోజుల్లోనే 2014లో అశ్వారావుపేట స్థానానికి టిఆర్ఎస్ పై పోటీ చేసిన గండుగులపల్లికి చెందిన జారె ఆదినారాయణ. 2019లో టికెట్ ఆశించి భంగపాటుకు గురైనారు. అప్పటినుండి జనవరి వరకు టిఆర్ఎస్‌లోనే ఉన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి టిఆర్ఎస్ నుండి బహిష్కృతం కావడంతో ఆయన వెంటనే తిరుగుతూ చివరికి కాంగ్రెస్ లో ప్రస్తుతం నాయకుడిగా ఉన్నారు. పొంగులేటి ఆత్మీయసభలలో చేసిన వాగ్దానాల నేపధ్యంలో అశ్వారావుపేటకు జారె పేరును ఖరారు చేయడంతో , పొంగులేటికి ఈ స్థానం ద్వారా టిక్కెట్ ఇవ్వాల్సి వస్తే అది జారె ఆదినారాయణ పేరే అవుతుంది. ఖమ్మం కాంగ్రెస్ జనగర్జన సభకు ఎవరికి వారుగా కాకుండా కార్యకర్తలను సమీకరించడంలో కలిసే ప్రయత్నాలు చేశారు. అందరూ కలిసే సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీని బలోపేతం చేస్తుండటంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొందని చెప్పకతప్పదుమరి.




## ఘనంగా డా. వైఎస్. జయంతి వేడుకలు



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 8, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండల పరిధిలోని మల్లారం క్రాస్ రోడ్డులో ఉన్నటువంటి వైఎస్ఆర్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ముల్కలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి, జారె ఆదినారాయణ, ఒగ్గెల పూజలు వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, మాజీ ఎంపిపి పానుగంటి సత్యం, కక్కిరాల రమేష్, రావు గంగాధర్‌రావు, శివ శక్తి యుగేందర్, చిట్టిబాబు, మోటర్ల ప్రసాద్, ఎర్రా ప్రసాద్, మురహరి రాంబాబు, గోపిశాస్త్రి, ప్రసాద్, పోలయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు మద్దతు తెలిపిన కాంగ్రెస్

*దమ్మపేట ఏజెన్సీ, జూలై 8, ప్రభాతవార్త:*



పంచాయతీ కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షకు శనివారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, ఒగ్గెల పూజ లు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, మాజీ ఎంపిపి పానుగంటి సత్యం, కక్కిరాల రమేష్, రావు గంగాధర్‌రావు, శివ శక్తి యుగేందర్, చిట్టిబాబు, మోటర్ల ప్రసాద్, ఎర్రా ప్రసాద్, మురహరి రాంబాబు, గోపిశాస్త్రి, ప్రసాద్, పోలయ్య, గట్ల సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్

*దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:*

2023-24 విద్యా సంవత్సరానికి గాను కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఐటిడిఏ పిఓ గౌతమ్ ఆదేశాల మేరకు 10వ తరగతి పూర్తయిన విద్యార్థిని, విద్యార్థులు 10న బాలికలకు, 11న బాలురకు ఐటిడిఏ భద్రాచలం వద్ద జరిగే స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరు కావాలని సూచించారు. నియమ నిబంధనల మేరకు సీట్లు కేటాయించడం జరుగుతుందని వివరాలకు 9573685428, 9182552138, 9550730261 నెంబర్‌లకు సంప్రదించాలని కోరారు.

## నేడు ఎమ్మెల్యే మెచ్చా మండల పర్యటన

*అశ్వారావుపేట రూరల్, జూలై 8 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేడు అనగా ఆదివారం మండలంలో పర్యటించనున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండి పుల్లారావు ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. మండలంలోని దాదాపు 10 గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి 6386 ఎకరాలకు గాను 1977 పట్టాదార్ పాస్ పుస్తకాలను లబ్దిదారులకు అందజేయనున్నారని కావున మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి



*అశ్వారావుపేట రూరల్, జూలై 8 ప్రభాతవార్త:*

దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఘన నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా బస్టాండ్ సెంటర్‌లో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు సున్నం నాగమణి, జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, సుంకవల్లి వీరభద్రం, వగ్గెల పూజ, తుమ్మా రాంబాబు, ఎంపీటిసి వేముల భారతి, నండ్రు రమేష్, జూపల్లి ప్రమోద్, ప్రతాప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



*దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:*

మండలంలో నూతనంగా మంజూరైన దాదాపు రూ.2.40కోట్ల విలువ చేసే బిటి రోడ్డు నిర్మాణ పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని సీతారాంపురం-గుండె వట్వారిగూడెం వరకూ రూ.75లక్షలతో, నాగుపల్లి-చంద్రాయపాలెంకు రూ.1.65లక్షలతో బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. కాగా సీతారాంపురంలో ఎమ్మెల్యే ద్విచక్రవాహనంపై తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిపి సోయం ప్రసాద్, దొడ్డాకుల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నల్లబ్యాడ్జీలతో నిరసన



*దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:*

రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడి పర్యటను నిరసిస్తూ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ నల్లబ్యాడ్జీలతో దమ్మపేటలో శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ సంకుపాక ధర్మలు మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేశాకే తెలంగాణ రాష్ట్రానికి మోడీ రావాలని అన్నారు. కార్మిక చట్టాలను ఎత్తివేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం మోడీ తరం కాదని అన్నారు. మోడీ రాకను నిరసిస్తూ నిరసన చేస్తున్న సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావును అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జాన్‌బీ, గాజుబోయిన కృష్ణవేణి, సత్యవతి, కుమారి, సీతా మహాలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన కార్మికుల నిరవధిక సమ్మె



*అశ్వారావుపేట రూరల్, జూలై 8 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరుకుంది. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో చేపట్టిన సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు పలువురు, ప్రజా పంథా నాయకులు సందర్శించి వారికి మద్దతుగా కూర్చొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, సున్నం నాగమణి, దంజు నాయక్, రాంబాబు మరియు ప్రజా పంథా నాయకులు జి ప్రభాకర్‌లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా చాలీ చాలని వేతనాలతో పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం గుర్తించి వారికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కారబార్ బిల్ కలెక్టర్‌లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, ట్రాక్టర్ డ్రైవర్‌లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని, ప్రమాద భీమా ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులతో పాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గిరిజన జీవితాల్లో వెలుగు నింపిన కెసిఆర్

## -గిరివికాస పథకంతో రైతులకు చేయూత

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 8

తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసి గిరిజన జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి కెసిఆర్ అని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. కారేపల్లిలో ఆమె మాట్లాడుతూ 70 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఏ ప్రభుత్వం చేయని సాహసమైన కార్యక్రమాన్ని నిర్వహించి గిరిజన బిడ్డలందరికీ పట్టాలు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పోడు పట్టాల ద్వారా గిరిజనరైతులకు పది రకాల ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అదేవిధంగా సాగుభూముల్లో వ్యవసాయం చేసుకునే క్రమంలో విద్యుత్ సరఫరా అందించే క్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అధికారులకు త్రీ ఫేస్ విద్యుత్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. గిరివికాస్ పథకం ద్వారా ఎంతో మంది రైతులకు ఉపయోగకరంగా మారిందన్నారు. గిరిజనులైె ఉండి ఇద్దరు ముగ్గురు రైతులు కలిసి ఒక క్లస్టర్‌గా ఏర్పడితే భూమి సాగుకోసం బోరు కావాలనుకుంటే ప్రభుత్వం మంజూరి చేస్తుందన్నారు. వందశాతం సబ్సిడీపై ఇచ్చే ఈ బోరు బావికి మోటారు, విద్యుత్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. డిఆర్‌డిఏ ఎంపిడీవో ద్వారా నిర్వహించే ఈ గిరివికాస పథకాన్ని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేయాలంటే ఇద్దరు నుండి ఐదుగురు లోపు రైతులను ఒక యూనిట్‌గా తీసుకుంటారన్నారు. 5 ఎకరాల నుండి 10 ఎకరాల భూమి హక్కు పత్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబుకార్డు కలిగిన నిరుపేద రైతులు మాత్రమే అర్హులన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




## కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 8

గ్రామ పంచాయతీలలో పనులు నిర్వహించే సిబ్బందికి కనీస వేతనం చట్టాన్ని అమలుచేయాలని ఎన్‌డి మండల కార్యదర్శి వై. ప్రకాష్ అన్నారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలలో దాదాపు 50వేల మంది పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నట్లుచెప్పారు. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేసారు. 8 గంటల పనిదినాన్ని అమలు చేయడంతోపాటు గత 3 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు.

# ప్రజల హృదయాలను గెలుచుకున్న వైఎస్సార్

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 8

కాంగ్రెస్ నేత ఉమ్మడి ఏపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజల హృదయాలను గెలుచుకున్న మహనీయుడని కాంగ్రెస్‌నేతలు కొనియాడారు. కారేపల్లిలో శనివారం డాక్టర్ వైఎస్ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ హామీ



ఫైల్‌పై సంతకం చేసి మాట నిలుపుకున్న వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పేదల ఆరోగ్యాన్ని గుర్తించి వైద్యసేవలు అందించే క్రమంలో 108సర్వీసును ప్రవేశపెట్టి వందలాది కుటుంబాలకు మేలు చేకూర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు అదేవిదంగా అన్నివర్గాల వారికి ప్రయోజనం చేకూరే విధంగా ఫీజురియంబర్స్ మెంట్ పథకాన్ని అమలుచేసి ఇంజనీరింగ్, వైద్య ఇతర కోర్సులకు ఇతోధికంగా సహాయం చేసిన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారన్నారు. జెపి కార్మికులు చేస్తున్న న్యాయమైనదీక్షకు సంపూర్ణ మద్దతు కాంగ్రెస్‌పార్టీ తెలుపుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్‌లోనీ, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఈసాల చాయాదేవి, ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, సురేందర్ మణియార్, నాగేశ్వరరావు, తాజుద్దీన్ మజీద్‌పాషా, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## జెపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 8



గ్రామపంచాయతీల పనులు నిర్వహిస్తూ నిరంతరం శ్రమ చేస్తున్న పంచాయతీ సిబ్బంది సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరించాలని టిడిపి జిల్లా నాయకులు మండెపూడి శ్రీనివాస రావు అన్నారు. కారేపల్లి ఎంపిడివో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు మండల తెదెపా నాయకులు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాలను కాపాడే కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలను నిర్వహిస్తూ పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేసారు. పారిశుద్య కార్మికులకు పే స్కేలు వర్తింపచేయడంతోపాటు ప్రభుత్వ పథకాలను అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి యాకూబ్, కంచి రమేష్‌నాయుడు, చిన్ని శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీ నారాయణ, బొగ్గారపు ముఖర్జీ, డి కొండలరావు, అలెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుడికి నూతన రిక్షా అందజేత




వైరా,జులై08,ప్రభాతవార్త:

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ వుండ్రు శ్యామ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా సభ్యులు అందరి మధ్య కేక్ కట్ చేసి రిక్షా కార్మికుడు గండగలపాడుకు చెందిన మెరుగు ప్రసాద్‌కు కొత్త రిక్షాను అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేద అయిన రిక్షా కార్మికుడికి రిక్షాను అందించిన ధాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి లగడ పాటి ప్రభాకర్‌రావు, శ్రీకాంత్, గంగవరపు కిషన్ బుచ్చిరామారావు, యనమద్ది శ్రీను, వుయ్యూరి రామకృష్ణ, కె.గోపి, పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ వితరణ



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో శనివారం నిరుపేద దివ్యాంగునికి వీల్‌చైర్ సైకిల్ అందజేశారు. జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సహాయంతో నిరుపేద అయిన కొణిజర్ల మండలం మందడపు సురేష్‌కు అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధుసూదన్ రావు చేతుల మీదుగా అందించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు, మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



వైరా,జులై08,ప్రభాతవార్త:

వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో ద్వారకానగర్ దగ్గర రింగు రోడ్డు సెంటర్ నందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గట్టిగా నమ్మిన నేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పోదిల హరినాథ్, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, మట్టూరి కృష్ణారావు, దర్శి చెన్నారావు, గొల్లపూడి కృష్ణారావు, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, ఫణితి శ్రీను, పొట్లపల్లి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి, పమ్మి వెంకయ్య, కన్నెగంటి నగేష్, దొంతెబోయిన వీరేంద్ర, వాడపల్లి రామారావు, షేక్ రహీం, ఖమ్మం మీరా, ఏదునూరి కోటయ్య, తోటకూర గోపి, తేళ్ళూరి వీరయ్య, ధారావత్ శంకర్‌నాయక్, తాటి వెంకట్, వెంకట్, సురేష్, విజయ్, దంతాల శ్రీను, పర్సా రాములు, చారి, స్టాలిన్, బ్రహ్మరాసి హనుమంతరావు, షేక్ షకీల్, పమ్మి మురళి, పఠాన్ ఆయుబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేదర సంఘం ఆధ్వర్యంలో బిసి కులాల చేతివృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ఏర్పడిన తర్వాత అన్ని కులాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థికంగా చేయూతనందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్లు మాదినేని సునీత, డాక్టర్ కోటయ్య, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా వెంకటేశ్వర్లు, షేక్ బీబా, మోటపోతుల సురేష్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంఎల్ఏ

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 8

సింగరేణి మండలం తులస్యాతండాకు చెందిన వాంకుడోతు సునీత ఇటీవల వడదెబ్బకు గురై మృతి చెందగా కుమార్తె వాంకుడోతు బిందుకు శనివారం మాజీ వైరా ఎంఎల్ఏ మదన్‌లాల్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వగా బిఆర్ఎస్‌నేతలు బాధిత కుటుంబానికి అందజేసారు. బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్, దంతెన రవీందర్, ఎస్‌కె గౌసుద్దీన్, గంగరబోయిన సత్యనారాయణ, వాంకుడోతు గురవమ్మ, సొంబ, ఖలీల్‌ఖాన్, తురక రవి, గంగరబోయిన మురళి, సిద్దు వాంకుడోతు రమేష్, పేరెన్ని వెంకటేశ్వర్లు, కస్నా తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న పచ్చిపాల

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 8



వెంకటియాతండాకు చెందిన ఆంగోతు రవికుమార్‌కు తన తోటి మిత్రుడు జ్యోతి చికెన్ షాపు యజమాని పచ్చిపాల వెంకట్ శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భీమలపాడులో జరిగిన గ్యాస్‌సిలిండర్ పేలుడు ఘటనలో ఒకకాలు కోల్పోయి, మరో కాలుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించి

# ఆర్ అండ్ ఆర్ ప్రదేశాలను పరిశీలించిన సింగరేణి జీఎం

## కమ్యూనిటీ హాల్ , ఆర్ఓ ప్లాంట్ పనులు పూర్తి చేయండి



సత్తుపల్లి, జూలై 08, (ప్రభాతవార్త):
సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు గని విస్తరణ – 2 కు సర్వం కోల్పోయిన కొమ్మేపల్లి గ్రామస్థులకు అయ్యగారి పేటలో నిర్మించిన పునరావాస కేంద్రం కాలనీని మరియు కిష్టారం ఓపెన్ కాస్టు గని విస్తరణలో సర్వం కోల్పోయిన జగన్నాథపురం గ్రామస్తులకు వీరికి చెరుకుపల్లి సమీపంలో నిర్మించిన పునరావాస ప్రదేశాలను కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు శనివారం పరిశీలించారు. కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఆర్ఓ ప్లాంట్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జగన్నాధపురం నిర్వాసితులకు చెరుకుపల్లి సమీపంలో నిర్మించిన పునరావాస కాలనీని సందర్శించి అక్కడ నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీహాల్ స్థలాన్ని పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులను సూచించారు. అలాగే కిష్టారం సమీపంలో నిర్మిస్తున్న అధికారుల క్వాటర్స్ నిర్మాణ పనులు, జనరల్ మేనేజర్ నూతన కార్యాలయం నిర్మాణ పనులను జీఎం పరిశీలించారు. అనంతరం జీఎం క్యాంపు కార్యాలయంలో జేవీఆర్, కిష్టారం ఓసీలలోని బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత, ఓవర్ బర్డెన్ మరియు రక్షణ గురించి ఓసీల ప్రాజెక్టు అధికారులతో సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, బొగ్గు రవాణా విషయంలో అంతరాయం జరగకుండా ఎవరిబాధ్యతలు వారు నిర్వహిస్తూ నిర్దేశించిన టార్గెట్‌ను చేరుకునే లక్ష్యంతో పని చేయాలని జీఎం సూచించారు. అలాగే జేవీఆర్, కిష్టారం ఓసీలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, అలాగే ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయడంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావు, ఏజీఎం ( సివిల్) రామకృష్ణ, ప్రాజెక్టు ఇంజనీర్ జివి రావ్, ఎస్ఇ సివిల్ మదీనా పాషా, సంక్షేమ అధికారి కె.దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు





సత్తుపల్లి, జూలై 08, (ప్రభాతవార్త):
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు సత్తుపల్లిలో కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్ డా. రాగమయిల ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్ఆర్. విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు మట్టా దయానంద్ దంపతులు పంచారు. అనంతరం సత్తుపల్లి రింగ్ సెంటర్ నుండి దయానంద్ దంపతుల ఆధ్వర్యంలో సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని పలు గ్రామాలలో పెద్ద ఎత్తున కార్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్ల ర్యాలీ సత్తుపల్లి పట్టణం నుండి తాళ్లమడ, బేతుపల్లి, గంగారం, నారాయణపురంల మీదుగా వేంసూరు మండలంలోని కందుకూరు, వెంకటాపురం, లచ్చనగూడెం, మర్లపాడు, వేంసూరు గ్రామాల మీదుగా నిర్వహించారు. పైన తెలిపిన గ్రామాలలో నర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహాలకు డా. మట్టా దయానంద్ దంపతులు పూల మాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి రింగ్ సెంటర్‌కు చేరుకున్న పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కాగా, వారి మధ్య కేక్ కట్ చేశారు అనంతరం జరిగిన సమావేశంలో డా. దయానంద్ మాట్లాడుతూ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెంది 14 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆయన పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇంకా అమలవుతున్నాయని, నేటికి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్ఆర్ అని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో ఆయన వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, అలువాల కరుణాకర్, మొరిశెట్టి సాంబశివరావు, భరత్ కుమార్, మలిరెడ్డి మురళీరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల



పెనుబల్లి రూరల్, జూలై 08, (ప్రభాతవార్త):
పెనుబల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్‌నాయకులు హాజరవగా, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. కొండూరు సుధాకర్ మాట్లాడుతూ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి మంచి నాయకుడని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని, ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని అన్నారు. మనమంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను సాధిదాద్దమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కీసర శ్రీనివాసరెడ్డి, అనుగోజు చిన్న స్వామి, గూడూరు మాధవరెడ్డి, సి. నవజీవన్, గొర్ర మల్లయ్య, జె. నర్సింహారెడ్డి, అన్నపురెడ్డి మక్కయ్య, వెంకటరెడ్డి, తెల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



కల్లూరు, జూలై 08, (ప్రభాతవార్త)
కల్లూరులో 31 గ్రామపంచాయితీల కార్మికుల సమ్మె గత మూడు రోజులుగా కొనసాగుతూ వస్తుంది. ఈ సందర్భంగా కల్లూరు మేజర్ పంచాయితీలో ప్రైవేట్ వ్యక్తులతో పారిశుద్ధ్య పనులను, అధికారులు కొనసాగిస్తూ ఉండటం వలన పంచాయితీ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తూ వారికి అడ్డు తగిలారు. మా సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగిస్తూ పారిశుద్ధ్య పనులను కొనసాగించమని, అట్టి కార్యక్రమాలకు పంచాయితీ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తూ అడ్డు తగిలారు. ఒడల కృష్ణ, సుధాకర్, వజీర్ మియా, రామాంజనేయులు, రాజశేఖర్‌లతో పాటు సుమారు 200 మంది కార్మికులు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రోజు వారి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు స్థంభించి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యలన పరిష్కరించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## కార్మికుల సమ్మెకు జిల్లా నాయకుల సంఘీభావం



పెనుబల్లి, జూలై 08, (ప్రభాతవార్త)
గ్రామపంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం జిల్లా నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ల్లా కన్వీనర్ పిట్టల మల్లయ్య, నాగరాజు, దాసరి చెన్నారావులు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన 14 డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగుతుందని, అధికారులు, పంచాయితీ సిబ్బందిపై బెదిరింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు సిబ్బందిపై బెదిరింపులు మానుకోకపోతే సోమవారం నుంచి ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకత్వం, ప్రజాప్రతినిధులు, నాయకులందరితో నిరసన కార్యక్రమాలు తెలుపుతూ సమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా జేఏసీను చర్చలకు పిలిచి న్యాయమైన మా డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, దాసరి చెన్నారావు, నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ళ యోబు, సీహెచ్ విఠల్‌రావు సంఘీభావం తెలిపారు.

## ఘనంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి





కల్లూరు, జూలై 08, (ప్రభాతవార్త)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, ప్రధాన కార్యదర్శి వణుకూరు నరసింహారెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు గోసు వెంకటేశ్వర్లు, కిసాన్ అధ్యక్షులు యలమరెడ్డి వెంకట్రామిరెడ్డి, శీలం కృష్ణ, అబ్బూరి మార్కండేశ్వరరావు, రావూరి సీతారాములు, పెనుకొండ సుధాకర్, బి. సైదులు పాల్గొన్నారు.

బత్తులపల్లిలో.. బత్తులపల్లిలో జరిగిన వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, గ్రామ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన

కల్లూరు, జూలై 08, (ప్రభాతవార్త)



కల్లూరు గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అవలంబిస్తున్న సౌకర్యాలు, మెనూ, విద్య, క్రీడలు, ఆరోగ్యంపై, ప్రత్యేక శ్రద్ధ అమలవుతున్న తీరుపై గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ రఘు కళ్యాణిలు శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో అమలవుతున్న సౌకర్యాలు, మెనూ తదితర అంశాలపై ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ప్రభుత్వానికి గాని, సిబ్బందికి గాని ఇవ్వవచ్చని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కొన్ని మార్పులు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం తల్లిదండ్రుల నూతన కమిటిని ఎంపిక చేశారు.

## వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**
పంచాయితీ వర్కర్ల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి చిత్తశుద్దిని చాటుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, పింజరమడుగు ఎంపీటీసీ,మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్యలు డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ 3రోజులుగా నిరవధిక దీక్షలు నిర్వహిస్తున్నారు.శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించారు.కార్మికులకు సంపూర్తి మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గికృష్ణ, మాలోతు రామచందర్, అజ్మీర అర్జున్, కిన్నెర నాగయ్య, దారావత్ బాలు, దేవేండ్ల రామకృష్ణ, చామంతుల విశ్వనాథం, భూక్యా లాలునాయక్, అజ్మీరా శివనాయక్, భూక్యా శ్రీరాములు, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, గ్రామ పంచాయితీ వర్కర్లు నరాటి నాగేశ్వరరావు, బద్య, హత్తి రామ్, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, అనంతరాములు, వంశి, పాషా,సత్యం,పాషా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు పూనుకున్న ప్రజాప్రతినిధులు



**కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**
పంచాయితీలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రజా ప్రతినిధులు పూనుకోగా వారిని అడ్డుకొని అట్టి పనులను గ్రామ పంచాయితీ వర్కర్లు నిలుపుదల చేసిన సంఘటన కామేపల్లి పంచాయితీలో శనివారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు సర్పంచ్ అజ్మీర అర్జున్, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, 2వ సంతకం దారుడు రాయల లక్ష్మణరావు కథనం మేరకు ఇలా ఉన్నాయి....పంచాయితీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణతో పాటు ఇతర పారిశుద్ధ్య పనులను చేపట్టేందుకు సర్పంచ్ అజ్మీర అర్జున్, వార్డు సభ్యులు రాయల లక్ష్మణరావు పూనుకున్నారు.ఈ విషయంను తెలుసుకున్న గ్రామ పంచాయితీ వర్కర్లు శీలపాక శేషయ్య, అజ్మీర రమేష్‌నాయక్, కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, అజ్మీరా నవీన్, అజ్మీర భక్తీయా అట్టి పనులు నిర్వహించవద్దని అడ్డుకున్నారు.రహదారిపై ట్రాక్టర్ ఎదుట కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.తాము తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు నిరవధిక దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించటం తగదని పేర్కొంటూ అడ్డుకున్నారు. తమ సమస్యల పరిష్కారానికై సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కాగా గ్రామ పంచాయితీ వర్కర్లు పారిశుద్ధ్య పనులు అడ్డుకున్న విషయాన్ని ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్‌లకు విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## గ్రామాల అభివృద్దే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి 08 ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్ల పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణీత జయచం దర్‌రెడ్డి, పులుసు ఇందిరా ఉప్పలయ్య, కొల్లూరి అంజయ్య, వీరబోయిన రమేష్, కొల్లూరి నర్సయ్య, యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

**తిరుమలాయపాలెం, జూలై 8, ప్రభాతవార్త :**



పిండిప్రోలు గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో డా॥ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన పరిపాలనలో ప్రజలు ఎంతో సుఖశాంతులతో జీవించాలని పేద ప్రజలు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సాగర్‌రెడ్డి, పిండిప్రోలు రాయేండ్ల వెంకన్న, రావూరి యాకయ్య, దొడ్డ గురవయ్య, తాత బిక్షమయ్య, టెంకటి నాగయ్య, తిప్పారెడ్డిగూడెం కాంగ్రెస్ నాయకులు బ్రమ్మయ్య, జి మోహన్, బత్తుల రమేష్ సాయి మల్సూరి రవి, శ్రీకాంత్, వీరన్న, వంశీ, మోహన్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు తరలిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు



**తిరుమలాయపాలెం, జూలై 8, ప్రభాతవార్త :**
ఖమ్మం రూరల్ మండలంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆ వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు కార్యకర్తలు బారీ సంఖ్యలో వివిధ ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, అనపర్తి కృష్ణ, బాలాజీ, కొత్త బాలాజీ, రావుల జగన్నాథరెడ్డి, నాయిని పట్టాభి, కోడి ఎలమంచి సురేష్‌రెడ్డి, వీరాంజనేయులు, కట్ల రాము, నెహ్రూ నాయక్, దూదిమల్ల వెంకట్ యాదవ్, బానోతు సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**
మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముచ్చర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ,జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్దిరస్దాయిగా నిలిచారని అన్నారు.పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కామేపల్లి సెంటర్‌లోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కామేపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,పెంజరమడుగు ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా నాయకులు అప్పన పిచ్చయ్య, ముచ్చర్ల గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీను, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, సర్పంచులు మాలోతు రామచందర్,దారావత్ బాలునాయక్, కిన్నెర నాగయ్య, అజ్మీర అర్జున్, నాయకులు సిరిపురం కోటయ్య, సిరిపురం రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడిపెళ్ళి సైదులు, నాయకులు కోలా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ భూక్యా శ్రీరాములు,గాడి పెళ్ళి నర్సయ్య, చామంతుల విశ్వనాథం, ఎరుకుల రమేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దిండిగల శబరినాథ్, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, నల్లమోతు వెంకట నర్సయ్య, నల్లమోతు మురళి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలోతు శివ, అజ్మీర శివ, మాలోతు ప్రేమ్‌కుమార్, వెంకటేష్, బానోతు ఉపేందర్ పాల్గొన్నారు.




## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు డాక్టర్ వైఎస్సార్ చిత్రపటంకు మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బర్త్‌డేకేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, స్దానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ, జంగం లక్ష్మీనారాయణ, జిల్లపల్లి నాగేశ్వరరావు, మామిడి సుభద్ర, పాలడుగు అప్పారావు, కాసాని సత్యనారాయణ, కాశబోయిన మల్లయ్య, గుండా బ్రహ్మాం, యువజన కాంగ్రేస్ నాయకులు మార్తి కోటి, వీరబాబు, రాయపూడి రోహిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసి చైర్మన్ పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె శనివారం నాటికి మూడవ రోజుకు చేరింది. ఈ సమ్మె శిభిరాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసి చైర్మన్ పాలడుగు భాస్కర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జేఏసి కన్వీర్ టి.విష్ణువర్ధన్, జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రాష్ట్ర మహిళా కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవిరెడ్డి, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల ఈదయ్య సందర్శించి తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ నిరవధిక సమ్మె శిభిరంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్షుడు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రఛార కార్యదర్శి మస్తాన్, సభ్యులు నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, గురుస్వామి, వెంకటేశ్వర్లు, సైదులు, పుల్లయ్య, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మ

**తుంగతుర్తి 08 ప్రభాతవార్త**
తుంగతుర్తి సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా బ్రహ్మ మురారి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో జోగులాంబ గద్వాల్ జిల్లాలో డిసిఆర్బిలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సిఐ నాగార్జునగౌడ్‌ను డిసిఆర్బికి బదిలీ చేశారు. ౖ

# అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్‌దే

**ప్రస్తుత తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ రావాలి**

**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం**

**రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం, ప్రభాతవార్త**

డబుల్ బెడ్రూం ఇండ్లు, వితంతు, ఆసరా పింఛన్‌లు, 104, ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి కష్టాల్లో ఉన్న ప్రతీ పేదవాడి గుండెల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సొంతమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయనన్ని అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్ఆర్ చేశారని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా ఖమ్మంలోని ధంసలాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమమైన ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, వైఎస్ఆర్ నిలుస్తారన్నారు. వైఎస్ఆర్ మృతిచెంది ఏండ్లు గడుస్తున్నా నేటికీ స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన మంచి పనుల ద్వారా మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణకు రాజన్న పాలన తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం, నాయకులు ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎండీ ముస్తఫా, మియాభాయ్, ఇమామ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ట్యాంక్ బండ్‌పై పొంగులేటి ఈవెనింగ్ వాక్

శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో బిజీబిజీగా గడిపిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి నగరంలో లకారం ట్యాంక్ బండ్‌పై ఈవెనింగ్ వాక్ చేశారు. సుమారు గంట సేపు లకారంలో సేద తీరిన పొంగులేటి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ట్యాంక్ బండ్‌కు వచ్చిన పలువురు



యోగక్షేమాలను తెలుసుకుని చిన్నారులతో ముచ్చటించారు.

# జననేతకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య



**భద్రాచలం ప్రభాతవార్త:**

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా అభిమాన నేత డాక్టర్ వైఎస్ రాజశేకర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్ సెంటర్ నందు గల రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా నేను ఉండేవాడినని, ఆయన అనునిత్యం ప్రజలకు మంచి చేయడం గురించే ఆలోచించే వారని, అకుంఠిత దీక్షలో రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన వ్యక్తి, ఉక్కుమనిషి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి వీర విధేయుడగా ఉండేవారని, రాజశేఖర్‌రెడ్డి నాతో ఎప్పుడూ ఒక మాట చెప్తూ ఉండేవారు రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ తనయుడు రాహుల్ గాంధీని ప్రదానిగా చూడటం ఆయన కోరిక అని చెప్పేవారన్నారు. మేము రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, భోగాల శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరు సాయిబాబా, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేళ్ళ సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంబటి మణికంత, రాసమల్ల రాము, అనెం వెంకటేశ్వరరెడ్డి, మాగాపూ రాజు, నిట్ట రాజు, కొత్త నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# పర్ణశాలను సందర్శించిన ఉస్మానియా యూనివర్సిటీ బృందం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం పర్ణశాలను ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్ బృందం శనివారం సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారికి పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి ఆదర్శ్‌గ్రామీణ యోజన సర్వేలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా సర్వేను పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆ బృందం పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పర్ణశాల ప్రాముఖ్యతను విశిష్టతను స్థానిక అంగన్‌వాడీ టీచర్ ముక్కెర భారతి, ఆలయ సిబ్బంది వారికి వివరించారు.



# ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**-మణుగూరులో కబరాస్తాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 08 ః**

ముస్లీం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించే కబరాస్తాన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం మైనార్టీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీని రూ.25 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, ముస్లీం మైనార్టీ పెద్దలు యూసఫ్ షరీఫ్, ముస్తాఫా, ఇస్మాయిల్, జావీద్‌పాషా, బాబ్ జానీ, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

**-కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీల్లో నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం.ఎల్) దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. గ్రామపంచాయతీలో సుమారు రూ.4.7లక్షల నగదు దుర్వినియోగం అయ్యిందని వివిధ వేలంపాటలు ద్వారా వచ్చిన సొమ్ము పంచాయతీ ఖాతాలో డిపాజిట్ చేయకుండా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ప శ్రీను, మిడియం ముద్దిరాజు, బాబురావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**-నిధులు దుర్వినియోగం అవ్వలేదు**

**-పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి**

పర్ణశాల గ్రామపంచాయతీలలో నిధులు దుర్వినియోగమయ్యాయన్న ఆరోపణలలో ఎటువంటి వాస్తవం లేదని, పర్ణశాల గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి మౌఖిక ఆదేశాల మేరకు నిధులను పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెట్టినట్లు పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె వరప్రసాదరెడ్డి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. నిదులు దుర్వినియోగం ఆరోపణలను ఆయన ఖండించారు.